ఆధునిక పరికరాలు ఉపయోగించాలి



నవతెలంగాణ-కాశిబుగ్గ

వ్యవసాయ రంగంలో ఆధునిక పరికరాలు ఉపయోగించడం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. ఆదివారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో మన అగ్రిటెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధునిక వ్యవసాయం పరికరాల ఎక్స్పో కార్యక్రమానికి మంత్రి ఎర్రవెల్లి దయాకర్ రావు తోపాటు మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ లు డ్రోన్ స్ప్రేయర్ ను ఎగరవేశారు. అనంతరం మన అగ్రిటేక్ లో నూతనంగా నిర్మించిన సెమినార్ హాల్ ను ప్రారంభించారు. మన అగ్రిటెక్ సంస్థ ఏర్పాటు ద్వారా అటు రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పిస్తే, ఇటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న మన అగ్రిటెక్ ఎండి పాశికంటి రమేష్ ను అభినందించారు.

ప్రజలంతా స్వచ్ఛత హీ సేవాలో పాల్గొనాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణ కోసం చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములై ఆరోగ్య సమాజాన్ని నిర్మించాలని ఎంపీడీఓ రామక్రిష్ణ అన్నారు. మండలంలోని పెంబర్తిలో సర్పంచ్ జోరుక పూల ఆధ్వర్యంలో జాతీయ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలందరి భాగస్వామ్యంతో శ్రమదానం చేసి రోడ్లను శుభ్రం చేశారు. రోడ్డుకు ఇరువైపుల ఉన్న ముళ్ల పొదలను తొలగించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత పాటించి రోగాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొయ్యడ దీపికాగోపి, ఉపసర్పంచ్ సునీల్, ఏపీఓ విజయలక్ష్మి, టీఎ. శివప్రశాంత్, ఎఫ్ఓ నరేష్, ఏపీఎం ప్రభాకర్, సీసీ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి, కారోబార్ సదానందం, వీఓ అధ్య క్షురాలు రమాదేవి, స్రవంతి, రాజకుమారి, వార్డు సభ్యులు బలగాని రవిందర్, ఇల్లందుల హేమలత-సురేందర్, కొయ్యడా గోపీకష్ణ, మహిళా మండలి సభ్యులు, యుజవన సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిలో చాంబర్‌ది కీలక పాత్ర

- రైతు బాగుంటేనే అందరం బాగుంటాం
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- ముగిసిన చాంబర్ వజ్రోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ జిల్లా అభివద్ధిలో చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కీలక పాత్ర పోషిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న వజ్రోత్సవ ముగింపు వేడుకలు ఆదివారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో జరిగాయి. ముఖ్య అతిథిగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడుతూ రైతులు బాగుంటేనే వ్యాపారులు, గుమస్తాలు, కార్మికులు అందరూ బాగుంటారని అన్నారు. గత ప్రభుత్వాలు రైతులకు, వ్యవసాయ రంగానికి చేసింది ఏమీ లేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం ఉచిత విద్యుత్ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం రైతు బంధు గిట్టుబాటు ధర లాంటి ఎన్నో కార్యక్రమాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. రైతుల కోసం ఎన్టీరామారావు తర్వాత కేసీఆర్ మాత్రమే ఆలోచిస్తారని అన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కేవలం వ్యాపారం మాత్రమే కాకుండా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, కరోనా సమయంలో తమ వంతు బాధ్యతగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. అనంతరంశాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ చాంబర్ ఆఫ్ కామర్స్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేవలం నెల రోజులపాటు ఉత్సవాలు నిర్వహించడం సరికాదని కనీసం సంవత్సరం పాటు నిర్వహించాలని కోరారు. చాంబర్ చరిత్రను రికార్డు చేసి భావితరాలకు అందించాలని కోరారు. కాగా వజ్రోత్సవ ముగింపు వేడుకల సందర్భంగా నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి. కార్యక్రమంలో వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణ రెడ్డి, ఆరూరి రమేష్, నన్నపనేని నరేందర్, మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ మల్లేశం, డిడిఎం అజ్మీర రాజు, ఉన్నత శ్రేణి కార్యదర్శి బివి రాహుల్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, మాడూరి వేద ప్రకాష్, సహాయ కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, కోశాధికారి అల్లె సంపత్, ప్రతినిధులు కైలాస హరినాథ్, రాజేశ్వరరావు, సుమన్, సంపత్, శ్రీనివాస్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



ప్రవక్త బోధించిన మార్గంలో పయనించాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రభుత్వ ప్రభుత్వ బోధించిన శాంతి స్థాపన ధర్మరక్షణ ప్రతి ఒక్కరు ఆచరించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ సుందరయ్య నగర్ లో నిర్వహించిన మిలాద్ ఉన్ నబి ఉత్సవాలలో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహమ్మ మహమ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా ముస్లిం సోదరులు నిర్వహించే ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని మతాలకు సమ ప్రాధాన్యత తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రమేష్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గండ్రతి భాస్కర్, జంగం రాజు, నాగబోయిన మాధవి, ఎండి అజామ్, ఎండి మహబూబ్ (చోటు), ఎండి సలీం, ఎండి జావిద్, సయ్యద్ యాకుబ్, యాకుబ్, ఉస్మాన్, ముస్తఫా, అక్బర్ పాల్గొన్నారు.



ఆరూరి రమేష్‌ను లక్ష మెజారిటీ తో గెలిపించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని మండల క్యాంపు కార్యాలయంలో ఆదివారం మండల సోషల్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో ఆరూరి గెలుపు కోసం యువత, సోషల్ మీడియా సభ్యులు అందరు భాగస్వాములై కషి చేయాలని కోరారు.సి ఎం కేసీఆర్ కెసిఆర్ పరిపాలనలో పర్వతగిరి మండలం లో ఎమ్మెల్యే ఆరూరి అభివద్ధి పనులను ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలను కోరారు. చేసిన వాటిని ప్రజలకు వివరించి ప్రజలతో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు వేయించాలని కోరారు. అనంతరం ఆయా గ్రామాల్లో వెహికల్ స్టిక్కర్స్ అంటించారు.ఈ కార్యక్రమములో సోషల్ మీడియా జిల్లా నాయకులు వినయ్,కరిమిళ్ల దుర్గారావు, గూడ నరేందర్,బూర శ్యామ్, బోట్ల మధు, జంగిలి యాకయ్య, ధబ్బెట నరేష్, రాపాక శేఖర్,గ్రామాల సోషల్ మీడియాఅధ్యక్షులు యూత్ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



వేలేరు మండల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

ననవతెలంగాణ-వేలేరు

వేలేరు మండలంలోని జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని అధ్యక్షులు జంపాల అఖిల్ ఆదివారం డిమాండ్ చేసారు. మండల కేంద్రం వేలేరులో మీడియా పాయింట్ కార్యవర్గ సభ్యుల సమావేశం ఆదివారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలు చర్చించుకున్నారు. సమావేశం అనంతరం జంపాల అఖిల్ మాట్లాడుతూ మీడియా వృత్తిలో కొనసాగుతున్న వేలేరు మండలంలోని జర్నలిస్టులందరికీ నివేశన స్థలాలు కేటాయించే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జర్నలిస్టుల నివేషణ స్థలం గుర్తించి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య లేఖ ద్వారా స్థానిక తహసిల్దార్ అట్టి స్థలం జర్నలిస్టులకు అను కూలంగా ఉందని సూచిస్తూ ఆర్డిఓ కి కలెక్టర్ కి లేఖలు పం పించి రెండు మూడు సంవత్సరాలు గడుస్తున్నా జర్నలిస్టులకు నివేషణ స్థలాలు కేటాయిస్తూ ఉత్తర్వులు వెలువడ లేదు. ఇప్ప టికైనా జర్నలిస్టుల సం క్షేమం దష్ట్యా స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు అధి.కారులు ప్రత్యేక చొరవ తీసుకొని వేలేరు మండల జర్న లి స్టులందరికీ నివేషణ స్థ లాలు కేటా యించే విధంగా చొరవ చూపా లని కోరారు. ఈ కార్య క్రమంలో వేలేరు మీ డియా పాయింట్ ప్ర ధాన కార్యదర్శి వడ్డేపల్లి సురేష్, గౌరవ సల హా దారు ఎం శ్రీనివాస్, మీ డియా పాయింట్ స భ్యులు రేసు మధు, లింగం, కొయ్యడ సురేష్, డప్పు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకె గ్యారెంటీ లేదు.. గ్యారెంటీ పథకాలెక్కడివి.. ?

- ఇండ్ల స్థలాల పత్రాలు పంపిణీ చేసిన చల్లా



నవతెలంగాణ-గీసుగొండ

కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదు అపార్టీ ఇచ్చే గ్యారెంటీ హామీ పథకా లెక్కడివని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి ఎమ్మెల్యే చల్లా ఎద్దెవాచేశారు. మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో సర్పంచ్ ఆకుల స్రవంతి-రుద్రప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో చల్లా పాల్గొని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఇండ్ల స్థలాల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ నేడు ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథ కాలు ప్రవేశపెట్టి కేసీఆర్ ప్రభుత్వం ప్రజల మన్ననలను పొందుతుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. మూడవ దఫా కూడా బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం మళ్లీ కేసీఆర్ సీఎం అవడం తథ్య మన్నారు. మునుపు కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ఇప్పటి.బి.ఆర్.ఎస్ అభివృద్ధి మీకు కళ్ళఎదుటనే వుంది మీరే పోల్చుకుని ప్రతి పక్ష పార్టీ లను ఊళ్ళల్లో తిరగకుండా చేయాలని ప్రజలను కోరారు. గ్యారెంటీ స్కీములు అని బీరాలు పోతున్న కాంగ్రెస్ పార్టీ ,అధికారంలో వున్న పక్క రాష్ట్రాలలో గ్యారెంటీ స్కీములు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్ని ంచారు,. కసీఆర్ నాయకత్వంలో బి.అర్.ఎస్ పార్టీ కి ఎదురు లేదని కేసీఆర్ ను కొని యాడారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, వైస్ ఎంపిపి రడం శ్రావ్య-భరత్, మండల అధ్యక్షుడు వీరగొని రాజుకుమార్, ఆర్డీవో, ఎమ్మార్వో రియాజొద్దిన్, ఎంపిడిఓ వీరేశం, మండలంలోని పలు గ్రామాల సర్ప ంచ్‌లు, బీఅర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలు నివసించే ప్రాంతంలోనే పెద్దమోరి పనులు నిలిపేయడం వివక్షపూరిత చర్యనే

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు



నవతెలంగాణ-మట్టేవాడ

పాపయ్య పేట్ దళిత వాడ,రఘునాథ్ కాలనీ నిరుపేదలు నివసిస్తున్న ప్రాంతంలోనే పెద్ద మోరి పై కప్పు నిర్మాణం పనులు నిలిపేయడం పూర్తిగా వివక్షతో కూడిన చర్య అని, పెద్ద మోరి పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు అన్నారు. తాత్కాలిక ఇనుపకంచను వేసి చేతులు దులుపుకోవడం చేతగానితనం అని, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు విమర్శించారు. ఆదివారం సీపీఎం పార్టీ రామన్నపేట జోన్ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రఘునాథ్ కాలనీ బాధ్యుడు ఆరూరి కుమార్ అధ్యక్షత వహించగా, 29వ డివిజన్ రఘునాథ్ కాలనీ లో నిలిచిపోయిన పెద్ద మోరి పనులను సిపిఎం నాయకులు కార్యకర్తల బందం, రఘునాథ్ కాలనీ ప్రజలతో కలిసి పెద్ద మోరి ప్రాంతాన్ని పర్యటించి సమస్యలు పరిశీలించరూ. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు మాట్లాడుతూ పెద్దమోరి శాశ్వత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను నిలిపివేసి తాత్కాలిక ఇనుపకంచెను వేయడం సరికాదని, పేదలకు వచ్చే అనారోగ్య సమస్యలను పట్టించుకోకుండా ఎప్పుడు చిన్నపాటి వర్షాలు వచ్చినా ఈ ప్రాంతమంతా ముంపు కు గురవుతు ప్రమాదకర పరిస్థితి తయారైనదని విద్యుత్ స్తంభాలు అదే కాలువలో విరిగిపడి ఉన్న పట్టించుకునే వాళ్ళు లేరని అంతకుముందు ప్రజలు నడిచేందుకు వేసుకున్న బ్రిడ్జి కూల్చేసి గాలికి వదిలేయడం, అధికారుల దష్టికి తీసుకెళ్తే నిర్లక్ష్యంగా మాట్లా_డుతున్న తీరు చూస్తే, ఇదంతా పేదల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటో కనబడుతుందని, ఈ పేదల అంటే పూర్తిగా వివక్షతో పాలకవర్గ వ్యవహరిస్తున్నారని, విమర్శించారు. వెంకటేశ్వర దేవస్థానం సమీపంలోని పెద్ద మోరి పని ప్రారంభమై రఘునాథ్ కాలనీ ప్రారంభం వరకే పూర్తి చేసి మిగతాది వదిలేయటం సరిదికాదు తక్షణమే మోరి నిర్మాణం పనులు పూర్తి చేయలని లేని పక్షంలో ఈసమస్యపై ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శులు కందుకూరు రమేష్, కల్లోజు రమేష్ దామర శ్రీనివాస్, పొడిసెట్టి రవి, విజయ్ కుమార్, సిపీఎం జోన్ కమిటీ సభ్యులు రంగరాజు విజయ, చెవుల శ్రీనివాస్, బాష్పాకసంగీత, నల్ల రేణుక,జయ,ప్రసాదు, రాజు రాజయ్య , రమేష్,ఐలయ్య సంజీవ లక్ష్మీతార ,ఎల్లమ్మ ,బాబు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులబిల్లులు తక్షణమే విడుదల చేయాలి



నవతెలంగాణ-సుబేదారి/హనుమకొండ

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సిఐటియూ హనుమకొండ జిల్లా శ్రామిక మహిళ నాయకురాలు నిడిగొండ రజిత , జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం హనుమకొండ లోని జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన కార్యక్రమం జరిగింది. సీఐటీయూ హనుమకొండ జిల్లా శ్రామిక మహిళ నాయకురాలు మాట్లాడుతూ పెన్షన్ వేతనాల చెల్లింపుకు, బడ్జెట్ విడుదల చేయాలని, కొత్త ,మేనుకు ,బడ్జెట్ కేటాయించాలని, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, అక్షయపాత్రకు అప్ప చెప్పాడాన్ని విరమించుకోవాలని, కార్మికులం దరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 8 ప్రకారం వేతనాలను ఏరియల్ తో సహా చెల్లించాలని పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని కోడిగుడ్ల కు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, వంటకు సరిపడా వంట గ్యాస్ ను సబ్సిడీకే ఇవ్వాలని కోరారు. వారిపై రాజకీయ వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు.

కార్మికుల పట్ల వివక్ష తగదు : ఏఐటీయూసీ

నవతెలంగాణ- హన్మకొండ

మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు బిల్లులు చెల్లించడంలో వివక్ష తగదని వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట భిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ధర్నా జిల్లా అధ్యక్షుడు ధర్మల రామ్మూర్తి అధ్యక్షతన జరిగింది,ఈ సందర్భంగా తోట భిక్షపతి మాట్లాడుతూ వంట కార్మికులకు కనీసవేతను 26 వేల రూపాయలు ఇవ్వాలని, కులాల వారీగా బిల్లులు ఇవ్వకుండా ఒకే మాదిరిగా, ఒకేసారి చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మద్దెలమల్లేష్, శంకర్, ఐలయ్య, రాజేందర్, గడ్డం లలిత, సువర్ణ తదితరులు పాల్గొన్నారు..



అంగన్‌వాడీ కార్యకర్తల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ- పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను వెంటనే పరిష్క రించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అంగన్వాడి టీచర్లు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా ఉంటుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. అనంతరం అంగన్వాడి టీచర్లు ఆయాలు చేస్తున్న సమ్మెకు వారి రావలసిన వేతనాలు చెల్లించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు టీచర్లపై చిన్నచూపు తగదన్నారు. ప్రతి గ్రామంలో హరిజన, గిరిజన తండాలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలు చైతన్యపరిచే విధంగా కషి చేస్తామన్నారు. డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం ఆ శాఖ మంత్రివర్యులు తీసుకోవాలని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ తరపున వారికి పూర్తి మద్దతు ప్రకటించారు.ఆయన తో పాటు నాయకులు పోకల శంకర్, భాస్కర్, బోట్ల వెంకటేశ్వర్లు, జనార్ధన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



లార్డ్స్ వృద్ధాశ్రమంలో.. వయోవృద్ధుల దినోత్సవం

నవతెలంగాణ- హన్మకొండ

వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి హనుమకొండ లోని పాలియేటివ్ కేర్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని లార్డ్స్ వద్ధాశ్రమంలో ఆదివారం మెడికల్ క్యాంపు నిర్వహించి మందుల పంపిణీ, పండ్ల పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ సమాజంలో వయోవృద్ధులను ఆదరించాలని వారికి ప్రతి గురువారము రోజు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ద్వారా సేవలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ వద్ధాశ్రమ నిర్వాహకులు డాక్టర్ నారగోని నరేష్ గౌడ్, డిప్యూటీ డి ఎం ఎం హెచ్ ఓ డాక్టర్ యాకూబ్ పాషా, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ వాణిశ్రీ, పాలియేటివ్ కేర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీల్ చంద్ర , జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, సూపర్వైజర్ రామచందర్ స్టాఫ్ నర్స్ లు ఆదర్శ, లలిత, ఉష ఫిజియోథెరపిస్ట్ తదితరులు పాల్గొన్నారు.



గందేవిపల్లిని సందర్శించిన కేయూ విద్యార్థులు

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని జాతీయ ఆదర్శ గ్రామం అయిన గంగదేవిపల్లిని కేయు దూరవిద్య బిజినెస్ మేనేజ్మెంట్,డైరెక్టర్ ఆఫ్ కామర్స్ ప్రొపేసర్ టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్ఎస్‌డబ్లు మొదటి ,రెండవ సంవత్సర 45 మంది విద్యార్థులు సందర్శించారు, ఈ సందర్భంగా సర్పంచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని అడిగి తెలుసుకున్నారని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి యూపీహెచ్‌సీలో స్వచ్ఛతా హీ సేవా

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని యూపీహెచ్‌సీలో ఆదివారం డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ యాకూబ్‌పాషా, ఎన్‌సీడీపీఓ డాక్టర్ ఉమశ్రీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆవరణలోని చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీమో అశోక్‌రెడ్డి, డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ విజయరావు, డాక్టర్ క్రాంతికుమార్, డాక్టర్ ప్రసీద్, సీహెచ్ఓ మాధవరెడ్డి, సీహెచ్ఓ స్వర్ణలత, ఫార్మసిస్టు అజిత, సూపర్‌వైజర్‌లు లచ్చులు, హెల్త్ అసిస్టెంట్లు కందుకూరి సంతోష్‌కుమార్, నగేష్, ల్యాబ్ టెక్నీషియన్ ఉమా, ఎన్‌సీడీ స్టాఫ్ నర్సులు రేణుక, స్వప్న, సునిత, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్

నవతెలంగాణ-శాయంపేట

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో జీపీ సిబ్బందితో కలిసి వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి చీపురుతో రోడ్లను ఊడ్చి శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని గ్రామాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మండల పరిధిలోని 24 గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.

స్వచ్ఛత హీ సేవ అందరి బాధ్యత

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని ఆదర్శ గ్రామం మరియాపురంలో కార్యదర్శి నల్లెళ్ళ స్వప్న ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలు వీధుల్లోని రోడ్లను శుభ్రం చేస్తున్న గ్రామ మహిళలు, ఈ సందదర్భంగా సర్పంచ్ అల్లం బాలిరెడ్డి మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రం చేసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. డెంగీ, మలేరియా వంటి వ్యాధుల నుంచి పరిరక్షించుకోవచ్చని తెలిపారు. నీటి కాలుష్యాన్ని నియంత్రించవచ్చని ఆయన అన్నారు.

సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కడియంకు వినతి



నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండలంలోని పీచర గ్రామంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరి ంచాలని ఆ సంఘ హన్మకొండ జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల శ్రీనివాస్ ఆదివారం వినతి పత్రం అందజేసారు. రాష్ట్రంలోని తమ 26 వేల ఉద్యో గాలను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని 26 వేల మంది సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులకు వెంటనే మినిమం టైం స్కేల్ వర్తింవచేయాలని కోరారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అంబులెన్స్ కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండలానికి 108 అంబులెన్స్ కేటాయించాలని ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఆదివారం పెద్దకొడపాక గ్రామంలో విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభించి కొప్పులకు వెళుతున్న క్రమంలో జోగంపల్లి వద్ద ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. మండలానికి అంబులెన్స్ లేకపోవడంతో నిరుపేదల ప్రాణాలు పోతున్నాయని, ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని అన్నారు. దీనిపై ఎమ్మెల్యే అంబులెన్స్ కేటాయిస్తే ఎవరు నడపాలని, దాంట్లో డీజిల్ ఎవరు పోయాలని మాట్లాడడం సరికాదన్నారు. అధికార ప్రభుత్వంలో ఉద్యోగ నోటిఫికేషన్లు లేవని, లీకేజీల నోటిఫికేషన్లు అధికంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నోటిఫికేషన్ అడిగితే విద్యార్థి సంఘాల నాయకులను జైల్లో పెడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, 108 అంబులెన్స్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగుల పవన్ కళ్యాణ్, బాబు రజని, రాజకుమార్, నజీర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బుద్ధ భవన్‌కు గొప్ప చరిత్ర ఉంది : ఛీఫ్ విప్ దాస్యం

- భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది
- పేదల పక్షపాతి బీఆర్ భగవన్‌దాస్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ కుమార్ పల్లి బుద్ధభవన్‌కు ఎంతో గొప్ప చరిత్ర ఉందని ఈ ప్రాంత ప్రజలు తనను ఈ స్థాయికి తీసుకొచ్చారని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం హనుమకొండ కుమార్‌పల్లి బుద్ధ భవన్ పునర్నిర్మానానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ... బుద్ధ భవన్ అందరికీ ఉద్యమ వారధిగా, చైతన్య వేదికగా, విజ్ఞాన కేంద్రంగా వెలిసిందని, బుద్ధ భవన్ నుంచి వెళ్తే ఏదో తెలియని అనుభూతి కలిగేదని, ఇక్కడి స్థానికులే కూలీలుగా మారి బుద్ధ భవన్, యూత్ భవన్ నిర్మించారని తెలిపారు. ఇక్కడి ప్రజల సౌకర్యార్థం, అందరికీ ఉపయోగపడే విధంగా పునర్నిర్మానంకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. రూ.50లక్షలతో అవసరమైతే మరో రూ.50 లక్షలు కేటాయిస్తామని చెప్పారు. కార్మిక లోకంపై అధ్యయనం చేసే ఆలోచన ఇచ్చింది బీఆర్ భగవాన్‌దాస్, పేదల పక్షపాతి ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి అన్నారు. ఇక్కడి ప్రజలు రాజకీయంగా తనకు స్ఫూర్తిని మనోధైర్యాన్ని ఇచ్చి అన్ని రకాలుగా ఆశీర్వదించారని అన్నారు. బుద్ధ భవన్ భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు.

బీఆర్ భగవాన్‌దాస్‌కు ఘన నివాళి

కామ్రేడ్ డీఆర్ భగవాన్‌దాస్‌కు చీఫ్ వినయ్‌భాస్కర్ ఘన నివాళి అర్పించారు. అశోక జంక్షన్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. పేదల పక్షపాతి, నిరంతరం ప్రజా సమస్యల కోసం బీఆర్ భగవాన్‌దాస్ కృషి చేశారన్నారు. ఉట్టిపడిన సంస్కృతీసాంప్రదాయం, తెలంగాణ సంస్కృతి సంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మలతో మహిళలు తరలివచ్చారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుద్ధ పౌర్ణమి చైర్మన్ మల్లెపల్లి లక్ష్మయ్య, భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు నాయకులు జి రాములు, కూడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి బిక్షపతి, 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, 48వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగారావు, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, జోరిక రమేష్, వీరగంటి రవీందర్, బుద్ధ భవన్ అభివద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బీఆర్ అంబేద్కర్, వంగల సుదర్శన్, ముఖ్య సలహాదారులు అంకేసరపు సారయ్య, పునర్నిర్మాణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బీఆర్ లెనిన్, గోకారపు శ్యాం కుమార్, కన్వీనర్ కునమల్ల జితేందర్‌నాథ్, రాష్ట్ర నాయకుడు నలబలు సతీష్, కొత్తూరు జాక్ కన్వీనర్ క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



చేయూత వాహనం ప్రారంభం



నవతెలంగాణ-సుబేదారి

అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వ ర్యంలో ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ జెండా ఊపి చేయూత వాహనం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాలానుగుణ మార్పులు, అనారోగ్య సమస్యల మూలంగా కన్న పిల్లలు పట్టించు కోకపోవడంతో వృద్ధాశ్రమాలను ఆశ్రయిస్తున్నారన్నారు. సమస్యలు ఉన్నవారు తన క్యాంపు కార్యాలయానికి రావాల్సిన పని లేదని, ఒక్క ఫోన్ చేస్తే తానే సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో వారికి జయశంకర్ పెన్షనర్ హెల్ప్ డెస్క్ లాంటి సదుపాయాల కోసం సహకారం అందించానని అన్నారు. అనంతరం వృయో వృద్ధుల సంఘం ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ అధ్యక్షతన అవగాహన అభినందన సభా కార్యక్రమం జరిగింది. అదనపు పాలనాధికారి మహేందర్ జీ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం లోనే మొట్టమొదటి సారిగా వృద్ధమిత్ర పైలట్ కార్యక్రమం కేయూ పోలిస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. వయో వృద్ధుల అత్యవసర పరిస్థ తుల్లో సేవలు అందించుటకు చేయూత అంబులెన్స్ ఏర్పాటు శుభపరి ణామమని అన్నారు. అనంతరం 80 సంవత్సరాలకు పైబడిన వయో వృద్ధులను సన్మానించారు. ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆర్డీవో ఎల్ రమేష్, పరిశ్రమల జనరల్ మేనేజర్ హరి ప్రసాద్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్, ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ కే అనితా రెడ్డి, ఆఫీస్ సూపరింటెండెంట్ జీ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎఫార్వో రవి క్రిష్ణ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, జిల్లా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తెరాల యుగెందర్, దామెర నర్సయ్య, పీఎల్ఎన్‌రావు, తదితరులు పాల్గొన్నారు



చాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీకి టీఎన్జీవోస్‌ల ఘన సన్మానం

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా టి ఎన్ జి వో అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం డెబ్బై ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ,ఇండస్ట్రీ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డిని, పాలకవర్గాన్ని సన్మానించామని ఆకుల రాజేందర్ తెలి పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు,వరంగల్ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్,రాజ్య సభ సభ్యులు బండ ప్రకాష్ ,పరకాల శాసనసభ్యులు చల్ల ధర్మారెడ్డి,వర్ధన్నపేట శాసనసభ్యులు అరూరీరమేష్ లను లక్ష్మీపురం లోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వజ్రోత్సవాల సభలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరి వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్,కేంద్ర సంఘ నాయకులు శ్యాంసుందర్, లక్ష్మీప్రసాద్ జిల్లా నాయకులు భాస్కర్,అశోక్,నలీం, రాజమౌళి, సురేష్,రాజేష్ ఖన్నా,రామ్ ప్రసాద్,రాజీవ్,పైడి రాజు, శ్రీనివాస్,గౌతమ్, అనూప్,ప్రణయ్,పథ్వి,రాజు,సుధాకర్ తది తరులు ఛాంబర్ ఆఫ్ కామర్స్ పాలకవర్గం ను ఘనంగా సన్మానించి అభి నందనలు తెలిపారు.

స్థానిక సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-శాయంపేట

మండలంలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి స్పందించి తక్షణమే పరిష్క రించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. ఆదివారం మండలంలో పలు అభివద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి శ్రీకాంత్ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మండలానికి 108 అంబులెన్స్ కేటాయించాలని, ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని, గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, కమ్యూనిటీ హాల్స్, గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, మండల అధ్యక్షులు ఇస్మాయిల్, ఉపాధ్యక్షులు సిద్ధార్థ తిలక్ పాల్గొన్నారు.



గౌడ గర్జనతో ఓరెత్తిన ఆర్ట్స్ కళాశాల

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

శాసనసభ ఎన్నికల్లో 12 శాతం జనాభా ఉన్న గౌడుల విస్మరించిన రాజకీయ పార్టీలకు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం హనుమకొండ యూనివర్సిటీ న్యాయ కళాశాల ఆడిటోరియం మైదానంలో ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ బైరి రవికష్ణ గౌడ్ అధ్యక్షతన గౌడ గర్జన సభ జరిగింది. మొదట ఏకశిలా పార్కు నుంచి కోలాటాలతో నత్యం చేస్తూ గీతా కార్మికులు మోకు లతో ర్యాలీగా సభ స్థలికి చేరుకున్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ రెడ్ల, వెలమల పార్టీలుగా అవతరించిందని దుయ్యబట్టారు. కెసిఆర్ ప్రకటించిన 119 సీట్లలో బిఆర్ఎస్ అభ్యర్థులకు బీఫాములు ఇవ్వలేదు కాబట్టి బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అడుగడుగునా గౌడులను అణచివేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత వరంగల్ మహా నగర పాలక సంస్థ ఎన్నికల్లో ప్రధాన రాజ కీయ పార్టీలు గౌడ్లను విస్మరించాయని దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికల్లో గౌడ సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్,కాంగ్రెస్ ఓబీసీ సెల్ నాయకుడు కత్తి వెంకటస్వామి గౌడ్, బుర్ర విద్యాసాగర్ గౌడ్, పెద్ది వెంకటనారాయణ గౌడ్, పులి సారంగపాణి గౌడ్ నాగపురి రాజమౌళి గౌడ్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, చిర్ర రాజు గౌడ్, పులి శ్రీనివాస్ గౌడ్, జనగం శ్రీనివాస్ గౌడ్, తీగల జీవన్ గౌడ్గొని సాంబయ్య గౌడ్,, భీమ గాని సౌజన్య గౌడ్, తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి మల్లేశం గౌడ్, నకిరే కంటి మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలే మా కుటుంబ సభ్యులు

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి నియోజకవర్గం లోని ప్రజలు, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ప్రజలే తమ కుటుంబ సభ్యులని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో రూ. 25 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభించారు. కొప్పుల గ్రామంలో స్థానిక సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో భూపాలపల్లి నియోజకవర్గం లోని అన్ని గ్రామాలు అభివద్ధి చెందాయని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు, బీసీ బందు, గహలక్ష్మి పథకం అర్హులందరికీ విడుతలవారీగా అందజేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కులవత్తులకు ప్రాధాన్యత నిస్తూ బీసీ కార్పొరేషన్ రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెడుతుందని విమర్శించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో బిటి రోడ్డు, జిపి భవన నిర్మాణ పనులకు, విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవాలకు, కొప్పుల నుండి మూలతాళ్ళ మీదుగా పరకాలకు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. సూర్జాన్పల్లి నుండి వసంతపూర్, కాట్రపల్లి నుండి రాజుపల్లి, హుస్సేన్ పల్లి నుండి మైలారం వరకు చేపడుతున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. శాయంపేటలో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి, సెంట్రల్ లైటింగ్ సిస్టం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, పి ఆర్ డి ఈ లింగారెడ్డి, ఏఈ రాజేష్, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపెడతా..

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి



నవతెలంగాణ-వేలేరు

మరోసారి ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపెడతా అని ఎమ్మెల్సీ, స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి పీచర గ్రామంలో అన్నారు. మండలంలోని పీచర గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు నరసింగరావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలోని సిఎం కేసీఆర్ ప్రభుత్వం తమ ప్రత్యేక ఏజెండాతో కూడిన పథకాలను తెలంగాణ రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో ప్రజలందరూ అనుభవించే విధంగా అమలు చేస్తున్న సందర్భంలో అది గిట్టని ప్రత్యర్థ పార్టీలు తమ రాజకీయ భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమానికి పూనుకుంటున్నారని ప్రజలకు తెలియజేశారు. గత 9 సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య, ఎమ్మెల్సి పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులలో బాగస్వామ్యం వహిచానని, ఇకముందు కూడా అభివృద్ధికి పాటుపడతామన్నారు. మండల ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే మరెన్నో అభివద్ధి పనులకు పూనుకొని వాటిని పూర్తిచేసి మచ్చలేని నాయకుడిగా నిలువాలన్నదే నా చిరకాల ధ్యేయమని చెప్పుకొచ్చారు. అనంతరం బిజెపి పార్టీ నుండి తన చిరకాల సన్నిహితుడు, స్వర్గస్థుడు, మాజీ జెడ్పిటిసి పీచర గ్రామానికి చెందిన రఘు నాయకుల రాజిరెడ్డి కుమారుడు రఘునాయకుల ప్రమోద్ రెడ్డి 50 మంది తన అనుచరులతో బిఆర్ఎస్ పార్టీలోకి చేరడం ఆహ్వానించదగ్గ పరిణామమని ప్రమోద్ రెడ్డిని తన కుటుంబ సభ్యుల్లో ఒకరిగా చూసుకుంటానని హామీ ఇచ్చారు. బిజెపి విధానాలు నచ్చకనే బారాసాలోకి ప్రమోద్ రెడ్డి వస్తున్నారని తెలియజేశారు పీచర గ్రామంలోని ప్రతి కార్యకర్త రాబోయే ఎన్నికల్లో తనకు భారీ మెజారిటీ వచ్చే విధంగా కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి జడ్పిటిసి చాడ సరిత పీచర సర్పంచ్ రవీందర్, మాజీ సర్పంచ్ ఏలూరి వీరన్న,గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కేయూ ప్రొఫెసర్ రమేష్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

- ముదిరాజ్ సంఘం నేతల డిమాండ్



నవతెలంగాణ-ఆత్మకూర్

కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ దుగ్యాల రమేష్ తన స్వార్థం కోసం పెద్దమ్మ దేవాలయం పక్కన పందులను పెంచుతున్నాడని, అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ముదిరాజ్ సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని రైతు వేదికను అనుకొని ఉన్న పెద్దమ్మతల్లి దేవాలయంలో ముదిరాజ్‌లు ప్రత్యేక పూజలు చేశారు. ముదిరాజ్ కులస్తులు దేవాలయం నిర్మాణం చేపట్టిన సమయములోనే కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ దుగ్యాల రమేష్‌కు పందులను ఇక్కడి నుంచి తీసి పందుల గుడెసను తొలగించాలని పలుమార్లు కోరడంతో నెల రోజుల లోపు తీసివేస్తానని హామీ ఇచ్చారు. పందుల గుడిసె వల్ల దుర్వాసన రావడంతో పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ముదిరాజ్ సంఘం నేతలు ఎవరు ముందుకు రావడం లేదని మత్స్య శాఖ చైర్మన్ బయ్యా తిరుపతి, ముదిరాజ్ సంఘం జిల్లా నేత ఎంపీటీసీ భయ్యా రమా రాజు అన్నారు. ఆత్మకూర్ సర్పంచికి మూడు సంవత్సరాల నుంచి పలుమార్లు పందుల గుడిసె తొలగిస్తే మేము దేవాలయం నిర్మాణం పూర్తి చేసుకుంటామని ఫిర్యాదు చేశామన్నారు. అధికారులు కూడా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పలుమార్లు ఫిర్యాదు చేసిన ప్రొఫెసర్ పందుల వ్యాపారి దుగ్యాల రమేష్ పందులను తొలగించలేదని మేము దేవాలయం నిర్మాణం చేసుకోకుండా దేవాలయ నిర్మాణ కార్మికులు ఆ దుర్వాసన తో పనులకు రావడం లేదన్నారు.పందుల గుడిసెను తొలగించి గ్రామానికి దూరంగా ఏర్పాటు చేసుకోవాలని ప్రొఫెసర్ దుగ్యాల రమేష్ ను ముదిరాజ్ సంఘం తరపున పలుమార్లు కోరామన్నారు.అయినా కూడా ఆయన వినకపోవడంతో స్థానిక సర్పంచ్ పర్వతగిరి రాజు పై ఒత్తిడి చేయడంతో గ్రామపంచాయతీ నిబంధన ప్రకారమే గోడను కూలగొట్టారని ముదిరాజ్ సంఘం నేతలు అన్నారు. బాధ్యతగల ప్రొఫెసర్ ప్రజలను ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. చదువుకున్న మేధావులారా మీరైనా ఒకసారి ఆలోచించండి దుగ్యాల రమేష్ తన స్వార్థం కోసం వేలమంది ప్రజలను ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. స్థానిక సర్పంచి పై అక్రమ కేసులు పోలీసులు పెడితే సహించేది లేదని ఆందోళన ముమ్మరం చేస్తాం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ దిగివచ్చే వరకు రాస్తారోకోలు చేస్తామని ముదిరాజ్ సంఘం నేతలు హెచ్చరించారు. అధికార పార్టీ నేతలు వారి స్వార్థ ప్రయోజనాల కోసం కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ దుగ్యాల రమేష్ వాడుకుంటున్నారు. పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి అడ్డంకులు సష్టిస్తున్న ప్రజాప్రతినిధులకు పెద్దమ్మ తల్లి సాక్షిగా గుణపాఠం చెప్తామని ముదిరాజులు ప్రతిజ్ఞ చేశారు. దేవాలయం నిర్మాణం కోసం ముదిరాజ్ కమిటీ సభ్యులు 500 మంది ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నారన్నారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు గమనించి అడ్డు రావద్దన్నారు.ఇక్కడ రాజకీయం చేస్తామంటే సహించేది లేదని ముదిరాజ్ సంఘం నేతలు హెచ్చరించారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ చైర్మన్ బయ్య తిరుపతి,ఎంపిటిసి భయ్య రామరాజు ఉపాధ్యక్షులు గుండెబోయిన బిక్షపతి, ప్రధాన కార్యదర్శి,కుక్కల రఘు,డైరెక్టర్లు గుండెబోయిన శ్యామ్,బయ్య కుమారస్వామి,శ్రీనివాస్,నరేష్, కుమార్,కుల పెద్దలు భాష బోయిన సాగర్,పైడి,మహేందర్,వంశీ,సురేష్ రవి 500 మంది ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.



దళితుల అభ్యున్నతి కోసమే దళిత బంధు ఎమ్మెల్యే చల్లా ఎంపీ పసునూరి దయాకర్

నవతెలంగాణ-దామెర

దళిత కుటుంబాలు ఆర్థిక స్వాలంబన సాధించడం కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకం ప్రవేశపెట్టారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎంపీ పసునూరి దయాకర్ అన్నారు. ఆదివారం దామెర మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్ లో నియోజకవర్గంలోని దళిత బంధు లబ్ధిదారుల అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి మాట్లాడుతూ దళితులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి దళిత బంధు పథకం ద్వారా పది లక్షల రూపాయలు కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందన్నారు . ఎన్నో నైపుణ్యా లు వారిలో ఉన్న ఆర్థిక సమస్యలతో ముందుకు రాలేని వారికి దళిత బంధు పథకం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రతి లబ్ధిదారు డు వారి కుటుంబం ఆర్థికంగా బలోపేతం అయ్యేలా యూనిట్లను ఎంపిక చేసుకోవాలని సూచించారు. దళిత బంధు రానివారు నిరాశ చెందవద్దని విడతలవారీగా అందరికీ అందజేయడం జరుగుతుందని ఈ పథకం నిరంతర పక్రియ అని అన్నారు .నేడు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాసర్ల రవీందర్, ఎంపీపీ కాగితాల శంకర్, జెడ్పిటిసి కల్పనా కష్ణమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకష్ణ , వివిధమండలాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదర్శ మండలంగా ఆత్మకూర్‌ను అభివృద్ధి చేశా

ఆత్మకూర్ : రాష్ట్రానికి ఆదర్శ మండలంగా ఆత్మకూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని పరకాల ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో 16 లక్షలతో నిర్మించిన పల్లె దావఖాన ను ప్రారంభోత్సవం చేశారు. నీరుకుల్ల గ్రామం నుంచి పోలరం వరకు రూ.రెండు కోట్ల 50 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వరదలాగా నిధులు ప్రజలకు అందుబాటులో అన్ని సౌకర్యాలు ఉండే విధంగా ఏర్పాటు చేశామన్నారు. పల్లె దావఖానతో ప్రజలకు అందుబాటులోనే ఉచిత వైద్యము అందుతుందన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అనారోగ్యాలకు గురైన రోగులు ఆర్ఎంపీలకు వద్దకు పోకుండా పల్లె దావఖనకు పోవాలన్నారు. దళిత కాలనీ మహిళలు తమకు ఇల్లు లేదు నిరుపేదలను మాకు దళిత బంధువు గాని డబుల్ బెడ్ రూమ్ కానీ రాలేదన్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రభుత్వ పథకాలు అందిస్తానని మహిళలకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనంతరం మండలంలోని చౌలపల్లి గ్రామం నుంచి ఒగ్గోనిపల్లె వరకు కోటి 50 లక్షల తో రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ డబ్బులు బెడ్ రూమ్, దళిత బంధు పథకాలు అందిస్తామని ఎవరు ఏ అవసరం వచ్చినా నేరుగానా ఇంటికి రావచ్చు అన్నారు మీ సమస్యలు వెంటనే పరిష్కరించి మీ పనులు నేను చేసి పెడతానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

విద్యార్థులు సాంకేతిక రంగంలో గొప్పగా రాణించాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇంజినీరింగ్ విద్యార్థులు సాంకేతిక రంగంలో గొప్పగా రాణించాలని టెక్ మహేంద్ర గ్లోబల్ డెలవరీ హెడ్ కూర వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల ంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల సివిల్ సెమినార్ హాలులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె అశోక్‌రెడ్డి అధ్యక్షతన డిజిటల్ టెక్నాలజీస్ అండ్ ఇండియన్ యూత్ అనే అంశంపై టాక్షేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఏఐ మొత్తం ఐటీ పరిశ్రమను ప్రభావితం చేసే కీలక అంశాలు, సమీప భవిష్యత్తులో అత్యంత ప్రజాదరణ పొందిన సాంకేతికతగా మారుతుందన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ వర్ధమాన సాంకేతికతలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారిని పరిశ్రమకు సన్నద్ధం చేయడమే టెక్ టాక్షేషన్ నిర్వహణ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్ కళాశాల డీన్ ట్రెనింగ్, ప్లేస్ మెంట్స్ ప్రొఫెసర్ వై.పురందర్, టీపీఓ డాక్టర్ టి చంద్రబాయి, కార్పొరేట్ రిలేషన్స్ మేనేజర్ ఇ కిరణ్ కుమార్, వివిధ విభాగాల డీన్స్, విభాగాదిపతులు, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, డాక్టర్ డి.ప్రభాకరాచారి, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయశాఖ మంత్రిని కలిసిన కార్యదర్శి భాస్కర్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి జన్ను భాస్కర్ మర్యాద పూర్వకంగా కలిసి పు ష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో ఆదివారం మాట్లాడుతూ మార్కెట్ యార్డులోని రైతుల మౌళిక సదుపాయాలు, అభివృద్ధి పనుల వివరాలను తెలిపినట్లు కార్యదర్శి పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ, నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి సమక్షంలో ఆదివారం మండలంలోని విశ్వనాధపురం గ్రామానికి చెందిన బీజెపీ పార్టీ శ్రేణులకు, భారత రాష్ట్ర సమితి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా సీనియర్ నాయకులు బెలిదే వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పూంద్రు నవీన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అక్కిరెడ్డి విద్యాసాగర్ రెడ్డితో పాటుగా గ్రామ శాఖ కమిటీ సభ్యులు సుమారు 20 మంది బీఆర్ఎస్‌లో చేరారు.

జిల్లా ఎన్నికల అధికారిని బదిలీ చేయాలి

- వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్

నవతెలంగాణ-జనగామ

అధికార బీఆర్ఎస్ పార్టీకి పక్షపాతిగా వ్యవహరిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శివలింగయ్యను బదిలీ చేయాలి అని సీపీఎం రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను వివిధ పార్టీల నాయకులు ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఆదివారం రోజు జిల్లా కేంద్రంలోని వైష్ణవి గార్డెన్ లో ఆదివారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు వంగాల మల్లారెడ్డి, బీఎస్పీ జిల్లా కన్వీనర్ నిర్మాల రత్నం, సీపీఐ జిల్లా నాయకులు చొప్పరి సోమయ్య, వైఎస్ఆర్ టిపి జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ పెందుర్తి వెంకటరెడ్డి, జిల్లా సాధన కన్వీనర్ మంగళంపల్లి రాజు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అభిగౌడ్, బిఎస్‌వై జిల్లా కో కన్వీనర్ పవన్, స్వేరో జిల్లా నాయకులు విజయ్ లుపాల్గొని మాట్లాడారు. ఎన్నికలు ప్రజాస్వామ్య యుతంగా స్వేచ్ఛగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం పరిస్థితులు ఉండేలా ఎన్నికల నిర్వహణ చూసే ఎన్నికల అధికారి పైనే ఉంటుంది అన్నారు. కానీ జనగామ జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు వారి ఆరోపించారు. ప్రతిపక్షాలు ప్రజా సంఘాలు ప్రజలు స్వేచ్ఛగా తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్‌ను కలిసి చెప్పుకునే పరిస్థితి లేదన్నారు. అధికార బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులకు వత్తాసు పలికి ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలో జనగామ, పాలకుర్తి, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గాల్లో ఎన్నికలు స్వేచ్ఛగా ప్రజాస్వామ్యుతంగా జరగాలంటే జిల్లా ఎన్నికల అధికారిని మార్చడం సరైనది అన్నారు. అక్టోబర్ 3న కేంద్ర ఎన్నికల కమిషన్ హైదరాబాద్ కు వస్తున్న సందర్భంగా వినతిపత్రం ఇవ్వాలని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేశారు. అదేవిధంగా బదిలీ చేసేంతవరకు వివిధ రూపాల్లో ఆందోళన చేయనున్నట్లు వారు తెలిపారు.



ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఎం, వివిధ పార్టీల నాయకులు ప్రజా సంఘాల నాయకులు రాపర్తి రాజు, బూడిద గోపి, బోట్ల శ్రీనివాస్, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, బి.వెంకటేష్, ఎండి దస్తగిరి, బి.వెంకట మల్లయ్య, పి.లలిత, జేరుపోతుల కుమార్, హనుమాన్ల నరేందర్ రెడ్డి, విజయ్, కౌశిక్, ఆర్ మీట్యా నాయక్, పి.కృష్ణమూర్తి, బి.ధర్మ బిక్షం, డి.సందీప్, పి.నర్సింలు, బి.విష్ణు, వెంకటేష్, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

పార్టీని విచ్ఛిన్నం చేస్తున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి

- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

నియోజకవర్గంలో బలిష్టంగా ఉన్న పార్టీని వర్గాలుగా చీల్చి పల్లా రాజేశ్వర్ రెడ్డి పార్టీ పటిష్టతను దెబ్బతీస్తున్నాడని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన స్వచ్ఛత మిషన్‌లో భాగంగా పాల్గొని మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి ఇక్కడి ప్రజలతో మమేకమై పనిచేస్తూ రెండు దఫాలుగా 30 వేల పైచిలుకు ఓట్లతో తాను ఘనవిజయం సాధించి ఇక్కడి ప్రజలకు సేవ చేస్తు న్నానని గుర్తు చేశారు. అలాగే గతంలో తెలంగాణ ఉద్యమంలో ఇప్పటికీ రైల్వే కేసులలో తాను ఉన్నానని చెప్పుకొచ్చారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి అసలైన తెలంగాణ వ్యతిరేకి అని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆంధ్రకు వత్తాసు పలికే వ్యక్తి పల్లానేనని అన్నారు. ఇప్పటికైనా అధిష్టానం ఎవరికి టికెట్ ఇస్తే వారిని అధిక మెజారిటీతో గెలిపించుకునే ప్రజలను విచ్చినం చేయరాదని కోరారు. ఇక్కడి ప్రజలు బీఆర్ఎస్ పార్టీని నమ్ముకుని ఉన్నారని వారిని అయోమయాలకు గురిచేస్తూ వర్గాలుగా చీలుస్తూ పల్లా వర్గం ముత్తిరెడ్డి వర్గం అని పార్టీ కార్యకర్తలను సైతం అయోమయంలో గురి చేస్తున్నాడని పల్లాపై ఆరోపణలు చేశారు. గత కొన్ని రోజులుగా ఎవరికి వారు మీటింగ్లు పెడతా ఉంటే వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన కేటీఆర్ హెచ్చరించారని గుర్తు చేశారు. వీరి వెంట సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, ఎంపీపీ భావన నాగజ్యోతి కృష్ణంరాజు, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ కొండ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కో-ఆర్డినేటర్‌గా ఫిరోజ్



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల బీఆర్ఎస్ కో-ఆర్డినేటర్‌గా పోచన్నపేటకు చెందిన ఫిరోజ్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగి రిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీకి విధేయతగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషిచేసే వారికి పార్టీ నిత్యం గుర్తింపు ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన ఫిరోజ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి పలువురు బీఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ఎమ్మెల్యేగా ముత్తిరెడ్డిని గెలిపించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, ఎంపీపీ భావన నాగజ్యోతి కృష్ణంరాజు, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, నారాయణపురం సర్పంచ్ మాసాపేట రవీందర్ రెడ్డి, మేకల కట్ట రాజు, ఉప సర్పంచ్ కొండ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని బీడీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో గణేష్ పూజా కార్యక్రమంలో ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సేవా సమితి సభ్యులను సన్మానించారు. వీరి వెంట సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, ఎంపీపీ భావన నాగజ్యోతి కృష్ణంరాజు, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ కొండ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు అడ్డా ఏర్పాటు చేయాలి

- సర్పంచ్‌కు మెమోరాండం ఇచ్చిన హమాలీ కార్మికులు
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

హమాలీ కార్మికులకు ప్రభుత్వ స్థలం కేటాయించి అడ్డా ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న డిమాండ్ చేశారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో హమాలీ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్నిపాలకుర్తి సర్పంచ్ యాకాంత రావుకు అందజేశారు. ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ అర్హులైన హమాలీ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారుగా 5 లక్షల మంది హమాలీ కార్మికులు ఉన్నారని, వారి సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ వస్తే కార్మికుల బతుకులు తీరుతాయని హమాలీ కార్మికులు ఆశించినట్లు తెలిపారు. ఏళ్ల తరబడి హమాలి కార్మికులు ఎదురుచూస్తున్న వెల్ఫేర్ బోర్డు తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. హమాలీ కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. 55 సంవత్సరాలు దాటిన హమాలి కార్మికులకు నెలకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి సోమయ్య, ఏనుగతల వెంకన్న, షేర్ సమ్మయ్య, గడ్డం పరశురాములు, తోటరాజు, పెండ్లి భాస్కర్, కత్తుల అశోక్,ఎండి మైబు, ఏనుగతల సమ్మయ్య, బి.యాకన్న, ఎండి అబ్బాస్, ఎండి గుంశా, ఆంజనేయులు, చిలువేరు రామచంద్రం, ఎల్లయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాపర్తి సోమయ్య భూక్య చందు నాయక్

నవతెలంగాణ-జఫర్‌గడ్

అక్టోబర్ 7, 8 తేదీలలో పాలకుర్తి మండల కేంద్రంలో జరిగే రైతు చైతన్య రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాపర్తి సోమయ్య, భూక్య చందు నాయక్ పిలుపు నిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం రైతు చైతన్య రాజకీయ శిక్షణ తరగతుల జయప్రదం చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాపర్తి సోమయ్య భూక్య చందు నాయక్ పాల్గొని మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నే వారికి భూమి కావాలని ఆనాడు రాచరిక పాలనపై దొరపై పెద్ద ఎత్తున పోరాటం చేసి భూమి దక్కించుకున్నారని అన్నారు. నాటి పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై తెలంగాణ రైతు సంఘం అనునిత్యం పోరాటాలు ఆందోళనలు చేస్తున్నారు. ఈ తరుణంలో రైతులను చైతన్య పరచడం కోసం ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సెప్టెంబర్ 18 నుండి నిర్వహించే పార్లమెంట్ సమావేశాల్లో స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం పెట్టుబడి అదనంగా 50% కలిపి కనీసం మద్దతు ధరల చట్టం చేయాలని, కార్పొరేట్ శక్తులకు కోట్లాది రూపాయల రుణాలను మాఫీ చేస్తున్న ప్రభుత్వాలు రైతుల కొద్దిపాటి రుణాలను దేశవ్యాప్తంగా ఏకకాలంలో మాఫీ చేసి రైతు విమోచన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్న రైతు బీమా పథకాన్ని మార్చి రైతులకు అనుకూలంగా తీసుకురావాలని విద్యుత్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని ఢిల్లీ పోరాటంలో రైతులపై పెట్టి నా అక్రమ కేసులను ఎత్తివేయాలని, కేంద్ర ప్రభుత్వం దేశ రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కౌలు రైతుల చట్టాన్ని అమలు చేసి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు పంట రుణాలు ఇవ్వాలని, వ్యవసాయ రంగంలో దళారీ వ్యవస్థను రద్దు చేయాలని సన్న చిన్న కారు రైతులకు 100% సబ్సిడీతో ఎరువులు విత్తనాలు అందించాలని డిమాండ్ చేశారు. దేశంలో రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై అన్నం పెట్టే రైతన్నను రక్షించుకోవడం కోసం భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడం కోసం రైతాంగానికి చైతన్య పరచడం కోసమే రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు మండలంలోని అన్ని వర్గాల ప్రజలు రైతులు కార్మికులు కర్షకులు వ్యాపారవేత్తలు తమ వంతుగా సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులునక్క యాకయ్య నక్క రాములు, బాబు,సోమయ్య, రాపర్తి లింగమూర్తి, నక్క ఎల్లయ్య, సున్నాల మల్లయ్య, గాజుల శీను, కొంతం కొమురయ్య, వడ్లకొండ రాజు, రైతులు తదితరులపాల్గొన్నారు.



గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతకు పాటుపడాలి

- జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి



నవతెలంగాణ-లింగాలఘనపురం

గ్రామీణ పల్లె ప్రాంతాలలో పరిసరాల పరిశుభ్రత పారిశుధ్యంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని జీడికల్, గుమ్మడవెల్లి గ్రామలలో జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి స్వచ్ భారత్ మిషన్ గ్రామీణ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్‌లు పరకాల రాజు, కత్తుల శ్రీపాల్ ఆహ్వానం మేరకు శ్రమదానంలో పాల్గొని ప్రారంభించారు. వారితో పాటుగా రైతు బంధు సమితి మండల కన్వీనర్ బస్వగానీ శ్రీనివాస్ గౌడ్, పాక్స్ వైస్ చైర్మన్ చౌదరపల్లి విజయ్ భాస్కర్ ,కళ్లెం మాజీ సర్పంచ్ మార్పు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బి.ఆంజనేయులు పాక్స్ డైరెక్టర్ వేముల కృష్ణా రెడ్డి, ఎంపిఓ మల్లికార్జున్, గ్రామస్తులు అధికారులు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం...

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమౌతుందని పార్టీ రాష్ట్ర యువనేత జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి సన్నాహక సమావేశాల గోడ పత్రికలు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఆదివారం కళ్లెం గ్రామంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండలంలోని రామచంద్ర గూడెం, జీడీకల్, గుమ్మడవెల్లి, సిరిపురం,మాణిక్య పురం, కళ్లెం, మంథోని గూడెం గ్రామాల పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్ణయాలకు ప్రతీ కార్యకర్తలు పని చేయాలని కోరారు. కార్యకర్తల బలంతోనే పార్టీ మూడవ సారి అధికారం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆయా గ్రామల్లో ముఖ్య కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, సర్పంచ్ లు గణపతి, రాజు, శ్రీపాల్ రెడ్డి, మద్రి లక్ష్మీ భాస్కర్ రెడ్డి, శ్వేత పూర్ణచందర్, సత్యనారాయణ, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, డైరెక్టర్ ఆంజనేయులు, విష్ణు, శ్రీనివాస్ రెడ్డి చంద్రమౌళి, ప్రజా ప్రతినిధిలు, మండల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఈరవెన్ను గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని ఈరవెన్ను గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ నాయకులు గ్రామ పంచాయతీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రియాజ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తుడుసు మురళి, బండిరాజు, తుడుసు రాజు, గోరంట్ల ఎల్లస్వామి పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేసి పాలకుర్తి నియోజకవర్గం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి,పాలకుర్తి పట్టణ ఈరవెన్ను, గ్రామ పార్టీ అధ్యక్షులు కమ్మగాని నాగన్న గౌడ్,బిర్రు సోమేశ్వర్, ఉపాధ్యక్షుడు గొనె. అశోక్, కోశాధికారి తొడుసు మల్లేష్, సింగిరెడ్డి సత్తిరెడ్డి, మండల నాయకులు గోనె మహేందర్, కూస అనిల్, లంక సురేష్, శిఖలం ప్రభాకర్, ముస్కు అనిల్ పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన కొల్లూరి మహేష్(44) మనస్తాపంతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివారం జరిగింది. మృతుడు తన స్వగ్రామంలో ఫెర్టిలైజర్ నడుపుతున్నాడు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న తన తండ్రి శ్రీనివాసులుకు క్యాన్సర్ ఉందని తెలియడంతో మనస్తాపానికి గురై మహేష్ ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజు తెలిపారు.

'కలి అన్నం చేపల పులుసు' ప్రోమో రిలీజ్

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కేంద్రం నుండి కల్చరల్ క్రియేటివ్ ఛానెల్ జనగామ యూట్యూబ్ ఛానల్‌లో ఆదివారం జనగామ పూసల భవన్‌లో మాజీ సైనికులు, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి రూపొందించి నటించిన 'కలి అన్నం చేపల పులుసు' కార్యక్రమ ప్రోమోను ఆవిష్కరించారు.సాంస్కృతి, సాంప్రదాయాలు, సామాజిక చైతన్యం, అరోగ్య పరిరక్షణ, జానపదాలు ప్రధాన అంశాలతో కార్యక్రమాలు రూపకల్పన కోసం ప్రారంభించిన కల్చరల్ క్రియేటివ్ ఛానెల్ జనగామ యూట్యూబ్ ఛానెల్‌లో మొదటి కార్యక్రమంగా కలి అన్నం చేపల పులుసు ప్రోగ్రామ్ ఆఫ్ లోడ్ చేశారు. ప్రస్తుతం సమాజంలో కలి అన్నం మరిచామని ఇందులో అనేక రకాల పోషకాలు దాగి ఉన్నాయని, పాతతరం మనుషులు కలి అన్నం తిని ఎంతో అరోగ్యంగా ఉన్నారని, ఈనాటి తరానికి తిరిగి పరిచయం చేయడానికి కల్నల్ మాచర్ల బిక్షపతి మదిలో నుండి ఆవిర్భవించిన కార్యక్రమమే ఇది అని కళ్లను బిక్షపతి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు అదరించాలని, సిసిసి జనగామ ఛానెల్‌ను సబ్స్క్రైబ్ చేసుకోవాలని నిర్వహకులు కోరారు. కవులు కళాకారుల ఐక్యవేదిక సహకారంతో నిర్మించి ప్రసారం చేస్తారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజా వైద్యులు,పోతన సాహిత్య వేదిక వ్యవస్థాపకులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, దిశ కమిటీ మెంబర్ రావెల రవి, కవులు కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్,జి.వై.గిరి ఫౌండేషన్ జి.కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, జనగామ రచయితల సంఘం అయిలా సోమనర్సింహచారి, శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్, ఐక్యవేదిక వర్కింగ్ కమిటీ పొట్టబత్తిని భాస్కర్, చిలుమోజు సాయికిరణ్, గడ్డం మనోజ్ కుమార్, డాక్టర్ వేముల సదానందం, అంబాల శివనాధ్ గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, దర్శకుడు పన్నీరు విజయం, వీడియో గ్రాపర్ నేనావత్ దశరథ నాయక్,టిజివిపి జిల్లా అధ్యక్షులు పిట్టల సురేష్,పన్నీరు సత్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి మండలంలోని తీగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ సర్పంచ్ పోగు రాజేశ్వరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ మొగుళ్ళ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తుల కొమురయ్యల అధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి 20 దయాకర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బలగాని రాజు, చిదురాల సోమయ్య, దండెం పల్లి రాకేష్ బిఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి ఎర్రబెల్లి పార్టీలోకి ఆహ్వానించారు.

బీఎస్పీ జిల్లా మహిళా కన్వీనర్‌గా రమాదేవి

నవతెలంగాణ-జనగామ

బహుజన సమాజ పార్టీ జనగామ జిల్లా మహిళా కన్వీనర్‌గా జిల్లాకు చెందిన బైరుపాక రమాదేవి నియామకమయ్యారు. ఈమేరకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విజయ ఫంక్షన్‌హాల్లో జేరిపోతుల కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రమాదేవిని బీఎస్పీ జనగాం నియోజకవర్గం ఇన్చార్జి నిర్మల రత్నం, నాయకులు శ్రేణులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నిర్మల రత్నం మాట్లాడుతూ బీఎస్పీ జనగామ నియోజకవర్గ మహిళా కమిటీ కన్వీనర్‌గా ఇనుముల శిల్ప, జనగామ నియోజకవర్గం అధ్యక్షురాలిగా మిద్దెపాక పార్వతి, ప్రధాన కార్యదర్శిగా జె.సంధ్యలను నియమించినట్లు తెలిపారు. నూతనంగా కమిటీకి నియామకమైన వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాజకీయాల్లో ఉండాలని మహిళల పట్ల జరుగుతున్నటువంటి సంఘటనలను ఖండించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు నాగులపల్లి అశోక్, జనగాం మండల ఇన్చార్జి మల్లేశం, మండల అధ్యక్షులు మామిడి సుధాకర్, దూల్మిట్ట మండల అధ్యక్షులు గుండె ఉదయ్, నాయకులు దండుగుల సారయ్య పిడుగు ఉపేందర్, మద్దూరు మండల నాయకులు కొంద్ర మల్లేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి : ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల చేయాలని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ అధ్యక్షతన పాలకుర్తి, కొడకండ్ల మండలాలకు సంబంధించిన ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఝాన్సీరెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ కార్డులను ప్రతి ఇంటికి చేరే విధంగా పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. పార్టీ విజయం కోసం ప్రణాళిక బద్ధమైన కార్యాచరణ రూపొందించుకోవాలని ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేసే విధంగా అందరినీ భాగస్వామ్యులను చేస్తూ అన్ని కమిటీలు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల అధ్యక్షులు కుమారస్వామి కొడకండ్ల మండల అధ్యక్షులు సురేష్, పిసిసి నాయకులు నిరంజన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు నల్ల శ్రీరాములు, రాష్ట్ర సాంస్కృతిక శాఖ నాయకులు చక్రాల రఘు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలగం కుమార్,మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పెళ్లి మణమ్మ, పాలకుర్తి యువత్ అధ్యక్షులు హరీష్, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బైక్ కాని ఐలేష్ యాదవ్, జిల్లా నాయకులు మండల నాయకులతోపాటు దాదాపు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మొద్దు

- మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

బీజేపీకి గ్రామాల్లో పునాదులే లేవని, సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ఏమో కానీ అసలు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి గ్యారెంటీ ఉందాని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి విమర్శించారు. ఆదివారం నియోజక వర్గ కేంద్రంలో జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి అధ్యక్షతన రూ. 38 లక్షల సీఎం సహాయనిధి చెక్కులు, రూ. 76.43 కోట్ల అభివృద్ధి పనుల మంజూరీ పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తన ఎమ్మెల్సీ నిధులు పోగా మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ప్రత్యేక నిధులు సేకరించి, అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నానని, నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాలు ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో ఒకే వేదికపై ఉన్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజల బలం, బలగంతోనే ముందుకు సాగుతానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. పంజాబ్, మహారాష్ట్రలోని తలదన్నీ తెలంగాణ రాష్ట్రంలో అధికంగా వరిధాన్యం పండించి చూపిస్తున్నామన్నారు. కెసిఆర్ ఇటీవల నియో జకవర్గంలో తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించగానే ప్రతిపక్ష పార్టీలు పోటీ చేయడానికి జంకుతున్నాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఆదరించి భారీ మెజారిటీతో గెలి పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణా రె డ్డి, రాష్ట్ర రైస్ మిల్లర్ల ఉపాధ్యక్షులు బెలిదె వెంకన్న, సీనియర్ నాయకులు మారు జోడు రాంబాబు, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఎంపీపీలు బొ మ్మిశెట్టి సరితాబాలరాజు, శ్రీలత, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, జెడ్పీటీసీ బొల్లం అజయ్,సర్పంచులు మామిడాల లింగారెడ్డి, పోగుల సారంగపాణి, మణెమ్మ యా దగిరి, ఉద్దేమారి రాజ్ కుమార్, లోడెం రజితరవీందర్, అనిత బాబు, శ్యాం కుమా ర్ రెడ్డి, ఉమాదేవి, కర్ణకార్‌రావు పాల్గొన్నారు

ఆర్మీ జవాన్‌కు ఘన స్వాగతం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని ఛాగల్ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ ఎదునూరి సాంబరాజు, 2006-23 వరకు దేశ సరిహద్దుల్లో ఆర్మీ జవాన్ గా జమ్మూకాశ్మీర్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాలలో 18 ఏండ్లుగా దేశ సేవ చేసి పదవీవిరమణ పొంది స్వగ్రామానికి విచ్చేసిన సందర్భంగా ఆదివారం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు పోగుల సారంగపాణి, స్వాగత్ యూత్ అసోసియేషన్, కడియం యువసేన ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వాగత్ యూత్ అధ్యక్షులు కూన రాజు, కడియం యువసేన అధ్యక్షులు అన్నెపు కుమార్, కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో శ్రమదానం

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో సురేందర్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించబడిన శ్రమ దానం కార్యక్రమంలో జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ గౌరవ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగాల ఘనపురం గ్రామ సర్పంచ్ సాదం విజయ మనోహర్, ఎంపీటీసీ కేమీడి భిక్షపతి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరుశురాములును అభినందించిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి

జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగంలో జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన గుండె పరశురాములు న్యూఢిల్లీ లోని రాష్ట్రపతి భవన్ లో శనివారం రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హనుమకొండలోని తన క్యాంపు కార్యాలయానికి గుండె పర్శరాములును శాలువాతో సన్మానించి అభినందించారు. మంత్రి ఎర్రబెల్లి మాట్లాడారు. చిన్న వయసులో చదువుకునే రోజుల నుంచే సేవా భావం పెంపొందడం గొప్ప విషయమని అన్నారు. సర్పంచ్ మంద కొమురయ్య, మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, మంద సతీష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘ భవనంకు 10 లక్షలు మంజూరు

నవతెలంగాణ-లింగాల గణపురం

రజక సంఘం భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ కాపీని ఆదివారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి చేతుల మీదుగా మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసు రజక సంఘం మండల అధ్యక్షుడు డికొండ రాజు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్ల నిర్మాణానికి నిధులు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ నియోజకవర్గంలో గ్రామీణ రోడ్లను మెరుగు పరిచేందుకు అధిక నిధులు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తెలిపారు. ఆదివారం మహబూబాబాద్ మండలం తంబాలపల్లి గ్రామంలో 240. 00 లక్షల రూపాయలతో చేపట్టనున్న బీటీ రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కంబాలపల్లి నేషనల్ హైవే మారెమ్మ గుడి నుంచి మట్ల తండా వరకు వయా కోడిపుంజుల తండా మీదుగా 150.00 లక్షలు అలాగే గండిగూడెం నుంచి దుబ్బ తండ మీదుగా తండాలపల్లి వరకు 90 లక్షల రూపాయల నిధులతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో అన్ని గ్రామాలు తండాలను కలుపుతూ రోడ్ల నిర్మాణం పూర్తి అయిందని, అవసరమైన రోడ్లకు మరిన్ని నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి లునవత్ ప్రియాంక, స్థానిక సర్పంచ్ సంద వీరన్న, నాయిని రంజిత్, గుండా రాజశేఖర్, తేళ్ల శ్రీను, అశోక్, యాస వెంకట్ రెడ్డి, సూదగని మురళి, నర్సింగ్ వెంకన్న, గుట్టయ్య పాల్గొన్నారు.

ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం, ఫోటో టెక్ వారు సంయుక్తంగా హైదరాబాదులో నిర్వహించే ఎక్స్పో పోస్టర్‌ను గూడూరు మండలంలోని ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈనెల 6,7,8 తేదీలలో ఎల్బీ నగర్ కె.బీ.ఆర్ కన్వెన్షన్ హాల్లో ఎక్స్పో నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫోటోగ్రాఫర్లు కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు చెన్నబోయిన లక్ష్మణ్, గూడూరు మండల సిఐ ఫణిందర్, ఏఎస్ఐ శ్యామ్ సుందర్, హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలచందర్ ,మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి గంగుల గిరి, ఉపాధ్యక్షులు సోము, మండల ప్రధాన కార్యదర్శి. అజ్మీర వెంకట్, కోశాధికారి ముదురుకోళ్ల ప్రభాకర్, గౌరవ సలహాదారులు లాల్ సింగ్, ఉపాధ్యక్షులు సాయి, సురేష్ కార్యవర్గ సభ్యులు వేణు, నరసింహ, అలిం, రమేష్, కిరణ్. శ్రీనివాస్, శ్రీధర్, పాషా, సతీష్, నరేష్. శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- **మున్సిపల్ కమిషనర్ ఏ రాజు**

నవతెలంగాణ-మరిపెడ

మనం ఉంటున్న ప్రాంతంలో పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని దీంతో దోమలు ఈగలు దూరంగా ఉంటాయని మరిపెడ మున్సిపల్ కమిషనర్ ఏ.రాజు అన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్ సాత్ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఆదివారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డితో కలిసి శ్రమదానాన్ని కమీషనర్ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ పరశురాములు, హత్తి రామ్ నాయక్, గంధసిరి ఉపేంద్ర లింగమూర్తి, బయ్య బిక్షం,ఉత్తమ పారిశుద్ధ పనులు నిర్వహించిన పౌరులని, విద్యార్థులని పారిశుధ్య కార్మికులచే సన్మానించారు.

ఇనుగుర్తి : మండలంలోని పలు గ్రామాలలో ఇనుగుర్తి, చిన్ననాగారం గ్రామంలో ఆదివారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ దార్ల రామ్మూర్తి మాట్లాడుతూ భారత దేశం గ్రామాల సమూహం అంటూ గ్రామాలలో పేదరికం, నిరక్షరాస్యత వల్ల ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన లేక పోవడం, పరిశుభ్రత వల్ల సీజన్ వ్యాధులగు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్‌ల ప్రభావం అధికంగా ఉండేదని దీనిని అధిగమించటానికి ప్రభుత్వం స్వచ్ఛత హి కార్యక్రమాల వల్ల పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజలకు భాగ్య స్థానం చేసి స్వచ్ఛత భారత్ నిర్మించే దిశగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్ననాగరం గ్రామ సర్పంచ్ జై పాల్ రెడ్డి, వార్డ్ మెంబర్ బైరు శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యురాలు బైరు శ్రీమతి, మహిళా సంఘం అధ్యక్షురాలు విజయలక్ష్మి, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఇనుగుర్తి బిల్ కలెక్టర్ ఉమగాని మధుసూదన్, ఇబ్బంది తమ్మడపల్లి సుగుణ, పురం బిక్షం, గోపందాస్ ఎల్లయ్య, మంగళపల్లి వీరయ్య, లింగాడపు దర్గయ్య పాల్గొన్నారు.

గూడూరు : స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో తాసిల్దార్ ఎమ్ అశోక్ కుమార్



ఎంపీడీవో రోజా రాణి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులచే ప్రతిజ్ఞ చేయించారు. మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. కేంద్ర ప్రభుత్వం నినాదంతో కోడూరు మండల ప్రభుత్వ ఆస్పత్రిలో స్వచ్ఛ హాస్పిటల్ కార్యక్రమం అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించి ఆస్పత్రి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భూక్య బాలు నాయక్, ఉపాధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, ట్రెజరర్ బత్తుల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వాంకుడుతో గోపీనాథ్, సీనియర్ వాకర్స్ స్వామి, మండల వెంకన్న, వార్డు మెంబర్ వాంకుడోత్ కొమ్మాలు, నునావత్ వీరన్న, ఆకుతోట వెంకన్న, బూర్కా సత్యంలు పాల్గొన్నారు.

తొర్రూరు : తొర్రూరు పట్టణాన్ని చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దండం మనందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, కమిషనర్ సరస్వతి అన్నారు. ఏక్ తారీకు-ఏక్ గంట అనే కార్యక్రమాన్ని ఆదివారం తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో 16 వార్డుల యందు చేపట్టారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డితో కలిసి వారు మాట్లాడారు. తొర్రూరు మున్సిపాలిటీలోని వార్డుల యందు అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, వార్డుల యందు, బస్టాండ్, అంగన్వాడి, స్కూల్స్ పరిసర ప్రాంతాలను ఎంచుకొని పురప్రముఖులను, వార్డు ప్రజలను భాగస్వాములుగా చేసుకొని క్లీనింగ్ డ్రైవింగ్‌లను నిర్వహించామని, తొర్రూర్‌ను చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీ



డర్ ఏన్నమనేని శ్రీనివాసరావు, ఏతః రంజిత్, కౌన్సిలర్లు భూసాని రాము, తునం రోజా ప్రభుదాస్, తూర్పాటి సంగీతా రవి, పేర్ల యమునా జంప, ధరవత్ సునీత జై సింగ్, నరుకుటి గజానంద్, చేకిలేలా అలివేలు, దొంగరి రేవతి శంకర్, కర్నే నాగజ్యోతి నాగరాజు, గుగులోతు శంకర్, కొలుపుల శంకర్, బీజ్జాల మాధవి, కో ఆప్షన్ సభ్యులు గుండాల ఏకాంత నరసయ్య, కుర్ర కవిత శ్రీనివాస్, మహమ్మద్ జలీల్, జలకం శ్రీనివాస్, వార్డు కమిటీ సభ్యులు, వార్డ్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : స్వచ్ఛత సేవ హిత కార్యక్రమం ముగింపులో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని జగ్గుతండ గ్రామ పంచాయతీలో శ్రమ దానం సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో ప్రజలు పరిసరాలు శుభ్రతగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ నిషేధించాలని, ఇంటి ఆవరణములో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, ఎల్లప్పటికీ మరుగు దొడ్లు వాడుకోవాలని, గ్రామాలలో ఖాళీ ప్రదేశాలలో పిచ్చి మొక్కలను తొలగించాలని, హాజరైన ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాతా గణేష్, జగ్గుతండా ఎంపీటీసీ కుమారి, ఉప సర్పంచ్ గుంజవీర స్వామి, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఆర్ఎస్ఎస్ జిల్లా సభ్యులు కొండ్రెడ్డి సోమిరెడ్డి, ఆత్మ కమిటీ జిల్లా సభ్యులు ఏనుగుల ఐలయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు, యూత్ నాయకులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శిలు, ఎంపిడిఓ సత్యనారాయణ రెడ్డి, తాహసిల్దార్ భగవాన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ : ప్రతీఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ పులి వెంకటేశ్వర్లు అన్నారు. స్వచ్ఛతా హి సేవా, ఏ తారీక్- ఏక్ గంట కార్యక్రమాలలో భాగంగా ఆదివారం మండలకేంద్రంలో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. అనంతరం అంగడి మైదానంలో శ్రమదానం చేసి చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటిని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి మంగళ, శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పద్మ, పంచాయతీ కార్యదర్శి సుమన్ రెడ్డి,ఐకెపి సిబ్బంది సాంబయ్య, ఈజీఎస్ టిఏ రాధిక, గ్రామ పంచాయతీ వార్డుమెంబర్లు,విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

పెద్దవంగర : వ్యక్తిగత పరిశుభ్రతతో పాటుగా ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెద్ద వంగర సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మీ రామచంద్రయ్య శర్మ అన్నారు. ఆదివారం స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పలు వీధులను అధికారులతో కలిసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ నివాస ప్రాంతాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికి మరుగు దొడ్డి తప్పనిసరిగా నిర్మించుకోవాలన్నారు. అనంతరం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు ఉచితంగా లంచ్ బాక్స్‌లు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, ఉపసర్పంచ్ శ్రీరామ్ రాము, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి, డైరెక్టర్ అనపురం రవి, యాదవ సంఘం నిమ్మల శ్రీనివాస్, మైనార్టీ సెల్ నాయకులు ఇబ్రహీం,రాంపాక నారాయణ, గ్రామ వార్డు సభ్యులు ఎడ్ల సతీష్ రెడ్డి, కోణం రమేష్, ఏదునూరి సమ్మయ్య, చెరుకు యాకయ్య, ముత్యాల భవాని, రాయిపల్లి మధార్, ధర్మారపు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘాల సంక్షేమానికి కృషి

- **మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



గౌడ కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని గౌడ సంఘాలకు స్థలాన్ని కేటాయిస్తూ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు హనుమకొండలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో గౌడ సంఘాల నాయకులు మంత్రిని కలిసి సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక వర్గాల వారీగా అన్ని రకాలుగా ఆదుకుంటుందని, తొర్రూర్‌లో కూడా గౌడ సంఘాల యొక్క అభ్యున్నతికి పాటుపడుతానని అన్నారు. మంత్రి దయాకర్ రావుని కలిసిన వారిలో గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు తాళ్ల పల్లి రమేష్ గౌడ్, మండల శాఖ అధ్యక్షులు రాయి పెల్లి యాకయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి కొయ్యడ కుమారస్వామి గౌడ్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు కౌండిన్, సంఘం అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ అధ్యక్షులు కోటగిరి కుమార్ గౌడ్, నాయకులు మెరుగు రమేష్ గౌడ్, పెరుమాళ్ళ రమేష్ గౌడ్, చిత్తలూరు సతీష్ గౌడ్, అన్నపురం వెంకన్న గౌడ్, పరిదుల వెంకటేశ్వర్లు గౌడ్, బెల్లంకొండ దేవేందర్ గౌడ్, ముత్తిలింగం గౌడ్, రాజకుమార్ గౌడ్, నాగయ్య గౌడ్, నిమ్మల రవి గౌడ్, సోమయ్య గౌడ్, అశోక్ గౌడ్, మదన్ ప్రసాద్ గౌడ్, శోభన్ బాబు గౌడ్, పూజారి నాగన్న గౌడ్, అశోక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని సోమారం గ్రామంలో భాషబోయిన ఐలయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఝాన్సీ రెడ్డి పంపిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు ఝాన్సీ రెడ్డి అన్ని వేళలా అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఝాన్సీ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికులా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కక్కెర్ల సహదేవ్,గ్రామ ప్రధాన కార్యదర్శి సముద్రాల రాజు, ఉపాధ్యక్షుడు మునిగేటి కొమురయ్య, నాయకులు రాధారపు పెద్ద సమ్మయ్య, బందు ఉప్పలయ్య, ఎస్సీసెల్ అధ్యక్షుడు గాంధారి రమేష్ పాల్గొన్నారు.

ఉత్తమ రైతుకు సన్మానం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ప్లాటినం జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తొర్రూర్ మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కాల్ సాని రామ్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు తను పండించిన పంటలను తరలించి, ఛాంబర్‌కు అందించిన సేవల్లో భాగంగా వరంగల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి చేతుల మీదుగా కాల్సాని రామ్ రెడ్డిని ఉత్తమ రైతుగా సన్మానించారు.

సర్పంచ్ పాడే మోసిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూర్ మండలంలోని జన్నస్థాన్‌పురం గ్రామ సర్పంచ్ జూరెడ్డి రవీందర్ రెడ్డి ఆదివారం అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గ్రామానికి వెళ్లి ఆయన మృతదేహం పై పుష్పగుచ్ఛ ఉంచి నివాళులర్పించారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేస్తూ కంటతడి పెడుతూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావు, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-నెల్లికుదురు



కాంగ్రెస్ పార్టీ ఆరు గ్రామాలలో గ్రామ కమిటీల ఎన్నికను ఏకగ్రీవంగా నిర్వహించినట్లు కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ తెలిపాడు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో కాంగ్రెస్ కార్యకర్తలకు విస్తతస్థాయి సమావేశంన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదళ్ళ యాదవరెడ్డి మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్‌తో కలిసి వారికి నియమక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ గ్రామ శాఖలను పునర్నిర్మాణం చేస్తున్నామన్నారు. అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామ శాఖల నూతన అధ్యక్షుల వివరాలను ఆయన వెల్లడించారు. బ్రాహ్మణ కొత్తపల్లిలో గ్రామ శాఖ అధ్యక్షునిగా పిట్టల మురళి, బంజర గ్రామంలో బొమ్మోజు అనిల్, దుర్గ భవాని తండా గ్రామంలో గుగులోతు లాలు, హనుమాన్ నగర్ తండా గ్రామంలో గుగులోతు లింగ్యా నాయక్, బోటి మీది తండ గ్రామపంచాయతీలో జాటోత్ వీరన్న నాయక్, మునిగల వీడు గ్రామంలో ఇసంపల్లి వెంకటేష్‌లను ప్రకటించి వీరికి నియామక పత్రం అందించామని అన్నారు. మీరు గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కలుపుకొని అనుబంధ కమిటీలు వేసుకొని గ్రామాన్ని పటిష్టంగా కాంగ్రెస్ వైపు నడిచే విధంగా కృషి చేయాలని అన్నారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ బైరు అశోక్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంజి గోవర్ధన్, పట్టణ అధ్యక్షులు రత్నాపురపు యాకయ్య, నాయకులు వజ్ర అశోక్ యాదవ్, మౌలానా, సోషల్ మీడియా కన్వీనర్ తవిశెట్టి రాకేష్, మల్లేష్, సలగు పూర్ణచందర్ కిషన్ నాయక్,దర్శనం ప్రశాంత్,మల్లయ్య,యాకన్నా, గడ్డం అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నాగమణి నియామకం

నవతెలంగాణ-గార్ల

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణిని నియమిస్తూ జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన జిల్లా అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ని అధికారంలోకి తేవడం కోసం కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రకాశ్ రెడ్డి, మురళీ నాయక్, రామచంద్రారావు, రాం రెడ్డి దామోదర్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, రాంరెడ్డి గోపాల్ రెడ్డి గార్ల, బయ్యారం మండల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గౌడ హక్కుల సాధనకై ఉద్యమించాలి

- **గౌడ సంఘం సొసైటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ శంకర్**

నవతెలంగాణ-నెల్లికుదురు



గౌడ సంఘం హక్కులకై గౌడ కులస్తులు ఐకమత్యంతో ఉద్యమించడానికి సిద్ధంగా ఉండాలని బ్రాహ్మణ కొత్తపెల్లి గౌడ సంఘం సొసైటీ అధ్యక్షుడు పెరుమాండ్ల చిన్న శంకర్ గౌడ్, సంఘం నాయకులు పెరుమాండ్ల వెంకట సోములు గౌడ్ తెలిపారు. మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ ఎల్లమ్మదేవి, తల్లి వనమైసమ్మ ఆలయంలో మొక్కిన మొక్కులు చెల్లించి నూతన మొక్కులను మొక్కుకొని ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులంతా ఏకతాటిపై ఉండి మన హక్కుల కోసం మన సమస్యలను పరిష్కరించే దిశగా పయనించాలన్నారు. ప్రభుత్వం గౌడ కులస్తులను ఆదుకోవాలని తెలిపారు. గౌడ సంఘం కులస్తులకు ప్రభుత్వం ఎక్కి దిగే యంత్ర పరికరాలు, బలమైన గాయాలు తగిలి మంచాన పడ్డ వారికి ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. బీసీ బంధులో గౌడ కులస్తులను చేర్చి వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు గౌడ కులం అధ్యక్షుడు పెరుమల్ల సత్యనారాయణ, కోళ్ల గౌడ నాయకుడు తాళ్ల వెంకన్న, సభ్యులు శ్రీనివాస్, వెంకట స్వామి, సుధాకర్, ప్రభాకర్, వెంకన్న, ఐలయ్య, మురళి, శ్రీరాములు, లింగమూర్తి, ప్రవీణ్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో చైతన్యం కలిగించేవి కళలు

- **ప్రజానాట్యమండలి స్ఫూర్తితోనే ఉద్యమాలు**
- **రాష్ట్ర సహాయ కార్యదర్శి సదానందం**

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



ప్రజల్లో అనునిత్యం చైతన్యం కలిగించేవి కళలేనని ప్రజానాట్య మండలి స్ఫూర్తితోనే అనేక ఉద్యమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి సదానందం అన్నారు. ఆదివారం మండలంలోని కంటాయపాలెం గ్రామంలో ప్రజానాట్య మండలి మండల మహాసభ రాగి సూర్యో దనాచారి కళా ప్రాంగణంలో ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి బోర స్వామి అధ్యక్షతన నిర్వహించిన మండల మహాసభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పా ల్గొన్న సదానందం మాట్లాడుతూ నిత్యం ప్రజలతోనే ఉంటూ కిందిస్థాయి ప్రజల కష్టనష్టాలను కళాకారుల ఆటపాటలతో ప్రభుత్వానికి తెలియజేస్తూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కృషి చేస్తున్న కలలకు కళాకారులకు తగిన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి వరకు కృషి చేస్తున్న సంఘం ప్రజానాట్యమండలిని కొనియాడారు. కొందరు కళాకారులు కలను వృత్తిగా మా ర్చుకొని అక్రమ సంపాదనే ధ్యేయంగా కొనసాగుతున్న తరుణంలో నిజమైన ప్రజా నాట్యమండలి మాత్రం ప్రజల పక్షాన నిలుస్తోందన్నారు. ప్రజల్లో చైతన్యం నింపడంలో ప్రజానాట్యమండలి కృషి ఎనలేనిదని అన్నారు. ఈ మండల మ హాసభలో ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ నక్క సైదులు, ప్రజానాట్య మండలి జిల్లా కమిటీ సభ్యులు హరీఫా బేగం, శ్రీను, హరిత, సీపీఎం మండల కార్యదర్శి ఎండీ యాకూబ్, గ్రామ పార్టీ కార్యదర్శి మర్క సాంబయ్య, గ్రామ ఉపసర్పంచ్ గ జ్జి రామ్మూర్తి, గ్రామ వార్డు మెంబర్ మట్టపల్లి కుమార్, ప్రజానాట్యమండలి కళా కారులు నరెడ్ల జితేందర్ రెడ్డి, వీరబోయిన రమేష్, జంగా అనిల్, తిమ్మిడి రవి, మర్క శివప్రసాద్, కొండ రాము, లక్ష్మణ్, మనోహర్, సీనియర్ నాయకులు జన్నపు రెడ్డి సోమిరెడ్డి, తాళ్ల వెంకటేశ్వర్లు ప్రజానాట్యమండలి సభ్యులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఇనుగుర్తి



ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన ఆలకుంట్ల సంపత్‌కు మహబూబాబాద్‌లోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 25,000 రూపాయల చెక్కును పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత అందజేశారు. ఈ కార్యక్రమంలో కవితమ్మ సోషల్ మీడియా ఇంచార్జ్ బైరు వినయ్ గౌడ్, భూఖ్య బాలాజీ పాల్గొన్నారు.

వేతనాలు జమయ్యేదాకా సమ్మె ఆగదు

- **సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్**

నవతెలంగాణ-మహబూబాబాద్

మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు అకౌంట్స్‌లోకి జమ అయ్యేదాకా సమ్మె ఆగదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. ఆదివారం తహసిల్దార్ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన కార్మికుల 4వ రోజు సమ్మె శిబిరాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. 2022 మార్చి 15న ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా మధ్యాహ్న భోజన కార్మికులకు 2000 రూపాయల వేతనం పెంచుతున్నట్లు ప్రకటించారని, 2023 జూలైలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వేతనాల జీవో 8 విడుదల చేస్తూ పెంచిన 2 వేల రూపాయల వేతనం అమలు చేస్తామని ప్రకటించారని, కాని నేటికి అమలుకు నోచుకోలేదన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, కొత్త మెనూ ప్రకారం రేట్లు పెంచి బడ్జెట్ విడుదల చేయాలని, వంట సామాగ్రి, సబ్సిడీపై గ్యాస్, కాటన్ యూనిఫామ్స్ ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా, ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వాలని ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గుడ్లకు అదనపు బడ్జెట్ కేటాయించాలని



లేని యెడల ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమ్మె శిబిరంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు వేముల రుజన్య, రాధిక, యాకమ్మ, రాణి, సుగుణమ్మ, సుజాత, కవిత, మమత తదితరులు పాల్గొన్నారు.

8 క్వింటాళ్ళ రేషన్ బియ్యం స్వాధీనం

నవతెలంగాణ-గార్ల



అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకుని నిందితులపై కేసు నమోదు చేసిన ఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నారనే విశ్వాసనీయ సమాచారం మేరకు 8 క్వింటాళ్ల బియ్యం తరలిస్తున్న ట్రాలీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బియ్యం తరలిస్తున్న పండితపురం గ్రామానికి చెందిన లక్ష్మి నారాయణ, సాయిలను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.అక్రమంగా రేషన్ బియ్యం కొనుగోలు చేసిన, అక్రమంగా తరలించిన నిందితులపై చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన ముత్తినేని కమలమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ నాయకులు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సహకారంతో ఆర్థిక సహాయం అందించారు. కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగు మురళి, అనపురం శ్రీనివాస్ గౌడ్, బండారి వెంకన్న, సీతారాం నాయక్, దాసరి శ్రీనివాస్, దంతాలపల్లి రవి, దంతాలపల్లి ఉపేందర్ తదితరులు ఉన్నారు.

సుధాకర్‌రావు పరామర్శ...

మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన ముత్తినేని కమలమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని చెప్పారు. ఆయన వెంట సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, ఉపసర్పంచ్ మొర్రిగాడుదుల శ్రీనివాస్,బొల్లు ఉషయ్య, కుమారస్వామి, వెంకటేశ్వర్లు, దంతాలపల్లి శ్రీనివాస్, దంతాలపల్లి జనార్ధన్, శ్రీను, సతీష్, గణేష్, కుమార్, సోం బాబు, సాయికుమార్ పాల్గొన్నారు.

డోర్నకల్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి

- **34 కోట్లతో అభివృద్ధి పనులు, డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్**

నవతెలంగాణ-నర్సింహులపేట

డోర్నకల్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా గోపతండ, పెద్దనాగారం, కోటి రూపాయలు తెనాలి కాలవపై బ్రిడ్జి కొరకు,నర్సింహులపేట, గోల్ బోడక తండా, ముంగిమడుగు, నరసింహపురం బంజర, బక్క తండ, బాసతండా, కొమ్ములవంచ రూపుల తండా తదితర గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలోని నూతన పిహెచ్సి ఆసుపత్రిని రూ. ఒక కోటి 43 లక్షలు శ్రీ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్‌కు కోటి 20 లక్షలతో పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక గ్రామ పంచాయతీ ఎదురుగా అభివృద్ధి పనులపై బహిరంగ సభను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీ మాలోత్ కవిత హాజరైనారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కృషితో నూతన పిహెచ్సి ఏర్పాటైందని, 24 గంటల కరెంటు, రైతు బీమా ఆసరా, కళ్యాణ లక్ష్మి, తదితర పథకాలు కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి చెందుతున్నాయని ఆమె కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం కోటి 20 లక్షలు మంజూరు, మే 5 నుండి సెప్టెంబర్ 5 వరకు గతంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి నియోజకవర్గం 200 కోట్లు అభివృద్ధి పనులు కోసం సీఎం కేసీఆర్ దగ్గరికి వెళ్లి మా డోర్నకల్ నియోజకవర్గానికి అభివృద్ధి పనులు కావాలని కేసీఆర్‌ను కోరగా ఈ పనులు సాంక్షన్ వచ్చి డోర్నకల్ ప్రజల ముందు పెట్టానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి, వైస్ ఎంపీపీ దేవేందర్, మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మెరుగు శంకర్ గౌడ్, మండల అధ్యక్షుడు రవి నాయక్, స్థానిక సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి, ఎంపిటి మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు దామోదర్ మాజీ యూత్ అధ్యక్షులు బండి రమేష్, రెడ్డి, తాసిల్దారు వివేక్, ఎంపీడీవో భారతి, ఎంపీఓ సోమ్లాల్, జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్, వైద్య సిబ్బంది, మండల యూత్ అధ్యక్షుడు సురేష్ నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మారపంగ వీరన్న, పట్టణ అధ్యక్షుడు జగదీశ్వర్, దేవస్థానం చైర్మన్ బొల్లం రమేష్ బాబు, రవీందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు సాత్విక్, ఉపేందర్ రెడ్డి, మురళి, మౌనిక, అధికారులు ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు వేల సంఖ్యలో పాల్గొన్నారు.



ఫొటోగ్రాఫర్ యూనియన్ అధ్యక్షుడిగా విద్యాసాగర్



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండల కేంద్రంలోని ఫొటోగ్రాఫర్స్ యూనియన్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఫొటోగ్రాఫర్ యూనియన్ మండల అధ్యక్షునిగా మండలకేంద్రానికి చెందిన నాసాని విద్యాసాగర్, ఉపాధ్యక్షునిగా నాగపురి శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్ష నిగా రాజేందర్‌ను ఎన్నుకున్నారు. ఈ యూనియన్ ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల ఫొటోగ్రాఫర్‌లు పాల్గొన్నారు.

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా స్వామిదాస్



నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా ధికార సంస్థ ఉత్తర్వుల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ములుగు యూనిట్‌లో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా బానోత్ స్వామి దాస్ నియమితులయ్యారు. నియామక పత్రాన్ని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, ములుగు చైర్మన్ పివిపి లలిత శివజ్యోతి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ,సెక్రటరీ టి మాధవి అందజేశారు. ఈ సందర్భంగా డీఎల్ఎస్ఏ, చైర్మెన్ డీఎల్ఎస్ఏ, సెక్రటరీకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ చరిత్రలో నిలుస్తారు

- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి



నవతెలంగాణ- ములుగు

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వందపైచిలుకు అసెంబ్లీ స్థానాలతో కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా చరిత్రలో నిలిచి పోవడం ఖాయమని జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి జోస్యం చేప్పారు. ఆదివారం వెంకటాపూర్ మండలంలో మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ముఖ్య కార్తల సమావేశంలో జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావుతో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ములుగు నియోజక వర్గంలో ఘన విజయం సాధించడం ఖాయమని అన్నారు. సీఎం కేసీఆర్ దేశానికే ఆదర్శమని, దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి సంక్షేమం రాష్ట్రంలో నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నేటికి రూ. 600 పెన్షన్లు అమలులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్,బీజేపీ నాయకులు చేసే తప్పుడు ప్రచారాలని ప్రజలు నమ్మొద్దని సూచించారు. రానున్న ఎన్నికల్లో తన గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న విధంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలు ప్రజలకు గతంలో ఎన్నడు చేరలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవిందనాయక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, జెడ్పీటీసీ రుద్రమదేవి, అశోక్, కోఆప్షన్ సభ్యులు జగీర్ పాషా, డీసీసీబీ డైరెక్టర్ గోపాల్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ మాడుగుల రమేష్, రామప్ప పరిరక్షణ సమితి చైర్మన్ రామ్మోహన్‌రావు, కృష్ణప్రసాద్, మల్క రమేష్, హర్జీ నాయక్, కూరెల్లి రామాచారి, స్థానిక సర్పంచ్ మేడబోయిన అశోక్, పోషాల వీరమల్లు, తండ రమేష్, లక్ష్మీందేవిపేట సర్పంచ్ గట్టు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ టీచర్ మృతి.. ప్రభుత్వానిదే బాధ్యత : సీఐటీయూ

నవతెలంగాణ- ములుగు

అంగన్‌వాడీల సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వ మొండివైఖరితో సమస్యలు పరిష్కరమవుతాయో లేదోననే ఆందోళనతో బీపీ కారణంతో పస్రా సెక్టార్ కీమా తండా అంగన్‌వాడీ టీచర్ కె రజిని మృతి చెందింది. ఆమె మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం అంగన్‌వాడీల సమ్మె 21వ రోజు కొనసాగింది. సమ్మె శిబిరం వద్ద అంగన్‌వాడీ టీచర్ రజిని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ... శనివారం రాత్రి 9 గంటలకు రజిని అస్వస్థతకు లోను కాగా పస్రా లోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారని, మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లాగా చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలపై నిర్దిష్టమైన హామీ ఇచ్చి సమ్మె విరమింప చేయాలని అన్నారు. రజిని కుటుంబాన్ని ప్రభుత్వం ఆసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి కె సమ్మక్క, పద్మ రాణి,మోక్ష రాణి, భాగ్యలక్ష్మి రేణుక, విజయ, మానస, కల్పన, సుమతి, తదితరులు పాల్గొన్నారు.



నిధులు కేటాయించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - ములుగు

వరద ప్రాంతాల్లో ఉన్న వసతి గృహాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ ఆదివాంర ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జెడ్పీ చైర్‌పర్సరన్ బడే నాగ జ్యోతికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్క్మి రాష్ట్ర సహాయ కార్యదర్శి డామెర కిరణ్ మాట్లాడుతూ... ముంపు ప్రాతమైన ప్రాజెక్ట్ నగర్, కాల్వపల్లి, ఊరట్టం, కొండాయి గ్రామాల్లో ఆశ్రమ పాఠశాలలో భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. ఇప్పటి వరకు మరమ్మత్తు చేసిన పరిస్థితి లేదని అన్నారు. సుమారు 200-300మంది ముంపు ప్రజలకు ఇప్పటి వరకు సరుకులు పంపిణీ చేయలేదన్నారు. విద్యార్థులకు వసతి గృహంలో సరుకులు లేక పెండింగ్ బిల్లులు రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే పాలకులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి, ఉపాధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ఖ్యాతిని ప్రపంచానికిచాటి చెప్పిన ఘనత బీఆర్ఎస్‌దే..

- ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు



నవతెలంగాణ-మహాదేవపూర్

చొక్కారావు తరువాత కాళేశ్వరం అభివృద్ధికి కృషి చేసిన ఘనత బీఆర్ఎస్‌దేనని, మరోసారి అవకాశం ఇస్తే కాళేశ్వరాన్ని మరో తిరుపతిగా చేసి చూపిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ అన్నారు. ఆదివారం ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాంగా మండల పరిధి కన్నేపల్లి, కాళేశ్వరం, మద్దులపల్లి, సంద్రుపల్లి గ్రామంలో ఆయన పర్యటించి మాట్లాడారు. గతంలో ఈ ప్రాంతాన్ని ఏలిన వారు కాళేశ్వరంను అభివృద్ధి చేయలేదని అన్నారు. దేవస్థానం అభివృద్ధి, ఆర్ అండ్‌బీ గెస్ట్ హౌస్ నిర్మాణం, కాళేశ్వరం నుంచి రింగు రోడ్డు దామెరకుంట గంగారం నుంచి నిర్మాణ చేయటం, కాలేశ్వరానికి బైపాస్ రోడ్ నిర్మాణం, వీఐపీ పుష్కర గాటు నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేపట్టి ఆధునీకరించామని అన్నారు. పుట్ట లింగమ్మ ట్రస్ట్ ద్వారా అనేక సేవ లందిస్తున్నామన్నారు. ఎం చేయని వాళ్ళను నమ్మి మోస పోవద్దు అన్నారు. త్వరలోనే ఆటో యూనియన్ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రం లో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. అలాంటపుడు నా ప్రభుత్వం లేదు అనే ఎమ్మెల్యే ఎందుకు ఈ మట్టి బిడ్డ గా ఈ ప్రాంతం గురించి ఆలోచించే నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యే గా గెలిపిస్తే కాళేశ్వరంను టూరిజం హబ్‌గా మారుస్తామని అన్నారు. దేవస్థానం అభివృద్ధికి ప్రస్తుత ఎమ్మెల్యే ఏనాడు ఆలోచించలేదన్నారు. కాళేశ్వరం యువత కోసం పార్క్ వద్ద గ్రౌండ్ ఏర్పాటుకు సహకరించాలన్నారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస రావు, స్థానిక నాయకుల సమక్షంలో పుట్ట మదు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వసంత మోహన్ రెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ మమత మనోహర్, పీఏసీఎస్ చైర్మెన్ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ మమతానాగరాజు, సెంటర్ పల్లి సర్పంచ్ జాడి సురేందర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ మండలంలోని చంద్రుపెల్లి గ్రామంలో ఆదివారం మండల అధ్యక్షులు లింగంపెల్లి శ్రీనివాస్ రావ్, సర్పంచ్ జాడి సురేందర్ ఆధ్వర్యంలో పుట్ట మధు ప్రజా ఆశీర్వాద పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీఎస్సీ సెల్ మండల ప్రధానకార్యదర్శి కొండగొర్ల సంతోష్ ఆయన కుటుంబసభ్యులతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 13మందితో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పెద్దపెల్లి జెడ్పీ చైర్మన్, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు కండువా కప్పి పార్టీ లోకి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, రైతుసమన్వయ కమిటీ అధ్యక్షులు బండం లక్ష్మ రెడ్డి, కాళేశ్వరం సర్పంచ్ వసంత -మోహన్ రెడ్డి, అనకరీ ప్రకాష్, ఉపసర్పంచ్ ఎలాది ఇంద్రసేన, గ్రామశాఖ అధ్యక్షులు గోమాస దుర్గయ్య, ఉపాధ్యక్షులు పూతల రాజారాం, మాజీ ఉప సర్పంచ్ జాడి చిన్న సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ లచ్చయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌లో ప్రతి పౌరుడు పాల్గొనాలి

నవతెలంగాణ-మంగపేట

స్వచ్ఛతాహి కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న శ్రమదానం కార్యక్రమంలో ప్రతి పౌరుడు పాల్గొనాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్రాల వద్ద శ్రమదానం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు స్ఫూర్తి తో శ్రమదానం చేసినట్లు పేర్కొన్నారు. శ్రమదానం వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. వ్యాధుల బారిన పడకుండా ఉంటామని అన్నారు. వికాస్ అగ్రి ఫౌండేషన్ ప్రతినిధులు చెట్టుపల్లి తిరుపతిరావు, పూర్ణచందర్,బాలాజీ, పసుపులేటి కార్తిక్, సాంబశివరావు, లక్ష్మణ్, మాధవరెడ్డి, రామ్ తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి జీపీలో...

తాడ్వాయి : తాడ్వాయి గ్రామపంచాయతీలో సర్పంచ్ సునిల్ దొర ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, విద్యార్థులు మండలంలో భారి అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో వివిధ ప్రదేశాల్లో అంగన్వాడి సెంటర్లు పాఠశాలను కమిటీ హాల్‌లు ప్రధాన రహదారులపై ఉన్న చెత్తను తొలగించి శ్రమదానం చేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ అక్టోబర్ 2 జయంతి పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ ఒక గంట పాటు శ్రమదానం చేయాలని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్లాస్టిక్‌ను నిషేధించాలన్నారు. వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ-గణపురం

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరు రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ గణపతి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు సలువాది సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ పాల్గొని మాట్లాడారు. 30 ఏండ్లుగా తాపీ, మేస్త్రి సెంట్రింగ్, ప్లంబింగ్, ఎలక్ట్రిషన్, పెయింటింగ్స్, లేబర్ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవడం విడ్డూరమన్నారు. భవన నిర్మాణ కార్మికులకు కమ్యూనిటీ హాల్ స్థలం మంజూరు చేయాలన్నారు. ఇంటి స్థలం ఉన్న వారికి గృహలక్ష్మి పథకం మంజూరు చేయాలని కోరారు. మెటీరియల్ లోన్స్ రూ.10 లక్షలు అందించాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేక పెన్షన్ ఇప్పించాలన్నారు. ప్రభుత్వం నుండి మోటార్ సైకిల్ ఇప్పించాలన్నారు. పని స్థలాల్లో ప్రమాదం వల్ల చనిపోతే వారి కుటుంబానికి రూ.10 లక్షలు మంజూరు చేయాలన్నారు. అంగవైక ల్యానికి గురైతే రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. ప్రసూతి, వివాహానికి లక్ష రూపాయలు అందజేయాలని కోరారు. మండల కేంద్రంలో లేబర్ అడ్డా , మౌలిక వసతులు కల్పించాలన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం : సర్పంచ్, సొసైటీ చైర్మన్, ఎంపీటీసీ

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సహకారంతో పరిష్కరిస్తామని సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సర్పంచ్ నారగని దేవేందర్ గౌడ్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్ హామీ ఇచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించామన్నారు. డబుల్ బెడ్ రూములు, అర్హులైన వారికి దళిత బంధు, 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భవన నిర్మాణ కార్మికులు సదానందం, రాజకుమార్, స్వామి, శంకర్, సారయ్య, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఆనందం, పెయింటింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కాసిం, ఎలక్ట్రస్ ఎలక్ట్రిషన్ అధ్యక్షుడు మధు, సెంట్రింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు జయపాల్, శివరాత్రి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ములుగు మండల ఉపాధ్యక్షులుగా కాసర్ల రాజు

- ములుగు పట్టణ అధ్యక్షులుగా అభినవచారి
- కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి ఎమ్మెల్యే ఆహ్వానం



నవతెలంగాణ - ములుగు

యూత్ కాంగ్రెస్ ములుగు మండల ఉపాధ్యక్షులుగా కాసర్ల రాజు, యూత్ కాంగ్రెస్ ములుగు పట్టణ అధ్యక్షులుగా అభినవ చారి నియమితుల య్యారు. ఆదివారం ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో వారికి నియామక పత్రాలను కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్ అందజేశారు. అలాగే వెంకటాపూర్ మండలం పాపయ్యపల్లి గ్రామానికి చెందిన అజ్మీరా మోహన్, రాకేష్,రొంటాల సారయ్య, బోడ సతీష్, మాడుగుల తిరుపతి, కనకం రాజయ్య, దైనంపెల్లి రవీందర్, నరేష్‌తో పాటు 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే సీతక్క ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మైస ప్రభాకర్, ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి గందే శ్రీను, బొడ రాములు, ఓరుగంటి అనిల్‌తో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జ్వరంతో చిన్నారి మృతి



నవతెలంగాణ-మంగపేట

జ్వరంతో మూడేండ్ల చిన్నారి మృతిచెందిన ఘటన శనివారం రాత్రి మండలంలోని కమలాపురం గ్రామంలో చో టుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు కమలాపురంలో ఒడిస్సా కాలనీకి చెందిన బోడ అజయ్ కుమార్తె బోడ అక్షర (3) నాలుగు రోజులుగా జ్వరంతో బాధ పడు తోంది. జ్వరం తగ్గకపోవడంతో శనివారం ఏటూరు నాగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించి పిడుసు వచ్చింది. మెరుగైన వైద్యం కోసం భద్రాద్రి మణుగూరుకు తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన భూపాలపల్లి-కాటారం ప్రధాన రహదారి కమలపూర్ క్రాస్ వద్ద ఆదివారం చోటుచేసుకుంది. మండలంలోని నాచారం గ్రామానికి చెందిన చింతలపల్లి రవిందర్ (30) బైక్‌పై వెళుండగా టిప్పర్ ఢీకొట్టడంతో రవీందర్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. కాగా బాధిత కుటుంబాన్ని ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు,మాజీ ఎంపీపీ ఇస్నపు రవి పరామర్శించి అండగా ఉంటాని అన్నారు.



తవటం రమేష్‌కు సన్మానం

నవతెలంగాణ- ములుగు

ములుగు మండలంలోని దేవగిరిపట్నం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తౌటం రమేష్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా బదిలీపై వెళ్తున్నారు. ఆదివారం పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎస్టీయు ములుగు జిల్లా పక్షాన ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు ఏళ్ళ మధుసూదన్ మాట్లాడుతూ.. తౌటం రమేష్ 8ఏండ్లు పాఠశాలకు విశిష్ట సేవలు అందించారని అన్నారు. 2019 నుండి 2022 వరకు జిల్లా పరీక్షల అధికారిగా కూడా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనుగాల సూర్యనారాయణ, ములుగు మండలశాఖ ప్రధాన కార్యదర్శి దాసరి రామ్మూర్తి, కార్యవర్గ సభ్యులు పాడియా రవి, నాగవరపు శ్రీధర్, గొనె రవీందర్, రాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమ్మె @ 7వ రోజు



నవతెలంగాణ- ములుగు

ఫిక్స్ వేతనం రూ.18 వేలు నిర్ణయించి ఇవ్వాలని, పారితోషికాల పద్ధతి రద్దు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఆశా వర్కర్స్ చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 7వ రోజు కొనసాగింది. ఆశావర్కర్లు కండ్లకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆర్ నీలాదేవి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆశ వర్కర్ల సేవలను ప్రభుత్వం గుర్తించడంలో విఫలమైందని విమర్శించారు. ఎన్నో ధర్నాలు చేపట్టినా, నిరసనలు తెలిపినా ప్రభుత్వం స్పందించక పోవడం వల్లే సమ్మె బాట పట్టినట్టు తెలిపారు. అదనపు పనులకు అదనపు పారితోషికాలు చెల్లించాలని అన్నారు. 32 రకాల రిజిస్టర్‌లను ప్రభుత్వం ప్రింట్ చేసి ఇవ్వాలని అన్నారు. ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫార్మ్ పంపిణీ చేయాలని అన్నారు. ఆశ వర్కర్లు మంజుల, రమాదేవి, కవిత, శిరీష, రజిత,వజ్ర, పూలమ్మ, శ్రావణి, ధనలక్ష్మి, సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా అధ్యక్షురాలు పూర్ణిమ



నవతెలంగాణ -తాడ్వాయి

అంగన్‌వాడీలకు రూ. 26 వేలు, ఆశావర్కర్లు రూ.18 వేల కనీస వేతనం, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షురాలు మడే పూర్ణిమ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సమ్మెలు నిర్వహిస్తున్న అంగన్వా డీలకు, ఆశాలకు ఆదివారం ఆమె మద్దతు తెలిపి మాట్లాడారు. 20 రోజులుగా దీక్ష చేస్తున్న అంగన్వాడీలకు న్యాయం చేయాలన్నారు. కరోనా సమయంలో సేవలందించిన అంగన్‌వాడీ, ఆశవర్కర్లను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. అంగన్‌వాడీల న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్లు సంపాందించి.. చిన్న చిన్న ఉద్యోగులను సమ్మె బాట పట్టిస్తుండని ధ్వజమెత్తారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్‌లు తీర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కక్ష సాధింపులకు పోకుండా వెంటనే వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు నాలి జయసుధ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో ఆశా వర్కర్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కరోనా సమయంలో ఎంతో సేవ చేశామని, ఆశాల సేవలు అమోఘం అంటూ మెచ్చుకున్న ప్రభుత్వం 9750 జీతంతో సరిపెట్టిందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం రూ.18000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని అన్నారు. మంకిడి రమాదేవి, కె నాగమణి, రజిని, రమాదేవి, పద్మ, 20 మంది ఆశాలు పాల్గొన్నారు.

చిట్యాల : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మె ఆదివారం ఏడవ రోజుకు చేరింది ఆశ వర్కర్ల మండల అధ్యక్ష కార్యదర్శులు కుంచాల రాధిక తాటిపెల్లి సాయి వేద మాట్లాడుతూ పెరుగుతున్న దశలకు అనుకూలంగా ఆశా వర్కర్ల జీతాన్ని రూ.18000 నిర్ణయించాలని అన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు సమ్మె పోరాటం ఆగదని అన్నారు. ఆశ వర్కర్లు సుమలత, మానస, లక్ష్మి, కళ్యాణి, భాగ్య లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా తన్నీరు రాఘవేంద్రం

నవతెలంగాణ-మహాదేవపూర్

కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా తన్నీరు రాఘవేంద్రం నియమించినట్లు మండల అధ్యక్షుడు అక్బర్‌ఖాన్ ఆదివారం పేర్కొన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోఆదివారం నియామక పత్రాన్ని అందించారు. ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు సూచనల మేరకు నియమించినట్లు తెలిపారు. తనకు బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీధర్ బాబును అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కృషి చేస్తానని అన్నారు.

ఈ నెల 4న 'చలో సంక్షేమ భవనం'

- యూటీఎఫ్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వాసుదేవరెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

ఈనెల 4వ తేదీన టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టే 'చలో సంక్షేమ భవనం' కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని యూటీఎఫ్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో కోర్ర రఘురాం అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కొన్ని సంవత్సరాలుగా ప్రమో షన్స్, బదిలీలు, రెగ్యులర్ ఉపాధ్యాయులు లేక విద్యా వ్యవస్థ కుంటుప డుతోం దని అన్నారు. ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపటఌ్టాలని, రెగ్యు లర్ ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్య దర్శి ఈ లక్ష్మీనారాయణ, కోర్ర రఘురాం, వంగ పాపయ్య, లావుడియా దసురు, ఎస్ రాజు సదర్‌లాల్, మంకిడి నర్సింగరావు పాల్గొన్నారు.

నేడు జర్నలిస్టుల ఆందోళన, నిరసనలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రైల్వే పాసులు పునరుద్ధరించాలనే డిమాండ్లతో నేడు గాంధీ జయంతి వేడుకలు పురస్కరించుకుని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, ఇచ్చిన పిలుపు మేరకు భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు, నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని టీయూడబ్ల్యూజె(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్,ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, కోశాధికారి చింతల కుమార్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సామల శ్రీనివాస్ ఆదివారం ప్రకటనలో కోరారు.

తెలంగాణ ఉద్యమకారుల సమావేశం

నవతెలంగాణ-బయ్యారం



మండల మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సమావేశం రెంటాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యమ నాయకులు రెంటాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ నీళ్ల నిధులు నియామకాల కోసం 2001 నుండి 2014 వరకు తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం పని చేసిన ఉద్యమ కారులని గాలికి వదిలేసిన కెసిఆర్‌కు వారి ఉద్యమ నాయకుల సత్తా చూపిస్తామని, కెసిఆర్ కుటుంబ లబ్ధి కోసం తెలంగాణ రాష్ట్రం తేలేదని ఉద్యమ నాయకులను విస్మరిస్తే పతనం తప్పదని, ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమ కారులని ఆదుకో వాలని, ఉద్యమ కారులకి 25 వేల పెన్షన్‌తో పాటు ఉద్యమ కారుల ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని, ఉద్యమ కారుల పిల్లలకు ఉచిత విద్య వైద్యం అందించాలని, భూమి లేని నిరుపేదలకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు 5 లక్షల రూపాయలతో డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని అన్నారు. చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కాలిపించాలని కోరుతూ ఈ నెల 3, 4, 5, తేదీలలో బయ్యారం బస్టాండ్ సెంటర్‌లో మూడు రోజులు రిలే నిరాహార దీక్షలు, మండల ఉద్యమ కారుల ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఉద్యమ కారుల తడాకా చూపిస్తామని ఆయన తెలిపారు. ఈ రిలే దీక్షలకు అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజలు ప్రజాస్వామిక వాదులు, మేధావులు మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ నాయకులు జులకంటి సీతారాంరెడ్డి, నాయిని శ్రీనివాస్ రెడ్డి, కాసం ఉప్పల్ రెడ్డి, గొప్పగాని వెంకన్న, మీసాల వెంకటయ్య, తంగేళ్ల పల్లి ఉపెందర్, కుక్కల శరబందు, గుండాగాని రామానాథం, ఆవుల లింగయ్య, గుండాల శ్రీనివాస్, జెల్లిపల్లి పుల్లయ్య, నకిర కంటి మాల్సూర్, యాదగిరి, వెంకట్ నారాయణ, మందుల ఎల్లయ్య, కుక్కల ఎల్లయ్య జానీ, ధస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం



రెండో విడత గొర్రెల పంపిణీ మరింత వేగవంతం చేసి,లబ్ధిదారులందరికీ గొర్ల పంపిణీ వెంటనే చేయాలని, అక్టోబర్ 5వ తేదీన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపు నిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో జీఎంపీఎస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల మోహన్ రావు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభిస్తారని ఆశతో అప్పు తెచ్చి ఇప్పటి వరకు మహబూబాబాద్ జిల్లాలో 4000 మంది లబ్ధిదారులు గొర్రెల కోసం డీడీలు కట్టి నెలలుగా ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం గొల్ల కురుమలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వానికి సూచించారు. నెల్లికుదురు గ్రామంలో కూడా 45 మంది లబ్ధిదారులు ఒక్కొక్కరికి 43,750 రూపాయలు చొప్పున డీడీలు తీయడం జరిగిందని, బంగారం కుదరవబెట్టి అప్పులు తెచ్చి డీడీలు కట్టారని, గొర్ల పంపిణీ చేయడంలో మాత్రం అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల వారు గొర్రెలు వస్తాయో రావో అని ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. గొర్రెలు పంపిణీ చేయాలని కలవగా గ్రామంలో ఉన్న యాదవులు అందరూ బీఆర్ఎస్ కండువా కప్పుకోవాలని, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తానని ప్రమాణం చేయాలని అంశాలు పెడుతున్నాడని, వారు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న గొర్రెల పంపిణీలో ఎమ్మెల్యేల మంత్రుల ప్రమేయం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా రాజకీయ జోక్యం లేకుండా గొర్రెలు పంపిణీ చేయాలని లేని యెడల గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 5 వ తేదీన జరిగే జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని గొల్ల కురుమలు గొర్రెల పెంపకం దారులు నాయకులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జీఎంపీఎస్ గౌరవ అధ్యక్షులు నదునూరి లింగయ్య, ఉపాధ్యక్షులు బయ్య శ్రీను, కేస సందీప్, నిమ్మల లింగయ్య, సోమనబోయిన రాజు, జెట్టి ఉమా శంకర్, జక్కుల యాకయ్య, నిమ్మల అనిల్, కేస మునేందర్, సింగం నాగన్న తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీశైలం యాదవ్

నవతెలంగాణ-నెల్లికుదురు



మండల కేంద్రానికి చెందిన కొంపల్లి శ్రీశైలం యాదవ్‌ను మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినట్లు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంకర అయ్యప్ప రెడ్డి తెలిపాడు మండల కేంద్రంలోని జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ నాయక్ జిల్లా కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డితో కలిసి ఆయనకు నియామక పత్రాన్ని ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశాడని పార్టీ అభివృద్ధి చేసిన పాత్ర గుర్తించి ఆయనకు ఈ పదవిని కట్టబెడుతున్నమని అన్నారు. దీంతో ఆయన ఇంకా ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందర్భంగా నూతన మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొంపల్లి శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ నేను పార్టీకి చేసిన సేవను గుర్తించి నాకు ఈ పదవిని కట్టబెట్టిన మండల జిల్లా రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. యూత్ కార్యకర్తలకు ప్రత్యేకంగా కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజల సమస్యను నా సమస్య భావించి పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మద్ది రాజేష్, జిల్లా యూత్ కార్యదర్శి చెన్నబోయిన శ్రీనివాస్, మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోగుల అశోక్, ఎస్టి సెల్ అధ్యక్షులు భాస్కర్, యూత్ అధ్యక్షులు పిడుగు రాము, రేవంత్ అన్న సైన్యం అధ్యక్షులు సింగారపు సుధాకర్, వీరన్న, దేవేందర్, నరేష్, శ్రీకాంత్, భరత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రకటన వచ్చేంత వరకు సమ్మె కొనసాగిస్తాం

జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ

నవతెలంగాణ-మరిపెడ

అంగన్వాడీల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని ప్రభుత్వం సానుకూలంగా ఉన్నప్పటికీ జీవో ప్రకటించేంతవరకు సమ్మె కొనసాగుతుందని అంగన్వాడి టీచర్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అన్నారు. ఆదివారం మరిపెడ మండల కేంద్రంలో 21వ రోజు సమ్మెను ఆమె ప్రారంభించారు. పిఆర్సి ఇస్తామని మన ప్రతినిధి బృందంతో మంత్రులు అన్నట్లు చర్చ జరుగుతుందన్నారు. ఈ విషయంపై మంత్రులు ప్రకటన చేయకముందే మీడియాలో వివిధ వార్తలు వస్తున్నాయి అది నిజం కాదని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్ర జేఏసీ నాయకులు మంత్రికి స్పష్టమైన డిమాండ్ వారి ముందు ఉంచాలని మంత్రివర్గంలో చర్చించి ప్రకటన ఉంటుందని ఆఫీస్ వర్గాల ద్వారా తెలిసిందన్నారు. సోమవారం యధావిధిగా సమ్మె కొనసాగుతుందని అంగన్వాడీ లందరు సమ్మెలో పాల్గొనాలని, ఈ సమ్మెకు హెల్త్ డిపార్ట్మెంట్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, అంగన్వాడీ ఉద్యోగులకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.పుష్ప, కుమ్మరి కుంట జ్యోతి, రాములక్క, రమాదేవి, మంగమ్మ, స్వరూప, స్వర్ణ, కనకమ్మ, తదితరులు ఉన్నారు.

నెల్లికుదురు : అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం కెసిఆర్ కనికరించి మాకు న్యాయం చేయండి అని నెల్లికుదురు మండల కేంద్రంలో ఆదివారం పొర్లు దండాలు పెట్టి నిరసన చేసే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ సంఘం నాయకులు వెంకటలక్ష్మి కవిత మాధవి జ్యోతి కనకధార అనిత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము గత 18 రోజుల నుండి అంగన్వాడి కార్యకర్తలు మా డిమాండ్స్ పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలుపుతున్నామని అన్నారు. ఇన్ని రోజులైనాప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి మా అంగన్వాడీ టీచర్ ఆయాల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ, జమాల్బి సక్కు బాయి రేణుక, ఆయాలు పాల్గొన్నారు.

నర్సింహులపేట : వరంగల్-ఖమ్మం జాతీయ365 రహదారిపై నర్సింహులపేట అంగన్వాడీల ఆధ్వర్యంలో 22 రోజున నిరసన కార్యక్రమం సందర్భంగా ఆదివారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆ సంఘం నాయకులు లలిత మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి మా డిమాండ్లను మొత్తం ఒప్పుకోవాలని కేసీఆర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులు, అంగన్వాడి ఆయాలు, మినీ అంగన్వాడి ఉద్యోగులతో పాటు అన్ని గ్రామాల అంగన్వాడి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పెద్దవంగర

మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ ముజీబుద్దీన్ సోదరుని వివాహ వేడుకలకు ఇటీవల జరగగా, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి స్వగృహంలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, సర్పంచ్ గాజుల శోభ ప్రసాద్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, నాయకులు ఎర్ర వెంకన్న, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

పలు అభివృద్ధి పనుల మంజూరుపై హర్షం

కడియం చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సహకారంతో చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో రూ. 50లక్షల సీసీ రోడ్డు నిర్మాణం, రూ.10లక్షలతో యాదవ సంఘం కమ్యూనిటీ హాలు మంజూరీ కావడంతో, ఆదివారం కడియం చిత్రపటానికి సర్పంచ్ మారేపల్లి తిరుమల క్రిష్ణమోహన్ రెడ్డి, ఎంపిటిసి లలితా శ్యాం కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి ప్రధాత, నియోజక వర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికి ఎల్లవేళా రుణపడి ఉంటామని, గ్రామ ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న ఎన్నికలకు ఓట్ల రూపకంగా అధిక మెజారిటీ నే చూపెడతామని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కన్నెబోయిన సంతోష్, రాజవరం కడియం సోషల్ మీడియా ఇంచార్జ్ ఎడ్ల ప్రశాంత్, రాకేష్, దోమల రవి, మల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి యాకుబ్, కొమురయ్య, కిష్టయ్య, రంగు రవి, జక్కుల ఎల్లయ్య, మచ్చ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



పివిఆర్ పాఠశాలలో ఘనంగా స్వచ్ఛతాహి సేవ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వనపర్తి పివిఆర్ పాఠశాలలో గాంధీ జయంతి వారోత్సవాల్లో భాగంగా ఆదివా రం స్వచ్ఛ పాఠశాల-స్వచ్ఛభారత్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్పర్సన్ శ్రీలత రెడ్డి, కరస్పాండెంట్ పి.వెంకట రెడ్డి హాజరయ్యారు.ఈసందర్భంగా స్వచ్ఛతాహి సేవ ప్రతిజ్ఞను పాఠశాల విద్యార్థులచేత పివిఆర్ చేయించారు. జనగామ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల నుండి 2017-18రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ పాఠశాల పురస్కారానికి ఎంపికైన ఏకైక పాఠశాల పివిఆర్ పాఠశాల అని, 2017-18వ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ పాఠశాల పురస్కారం, 2021-22వ సంవత్సరంలో జిల్లాస్థాయి స్వచ్ఛ పాఠశాల పురస్కారం అందుకోవడం జరిగిందని తెలిపారు.

కేసముద్రం లయన్స్ క్లబ్ ఆక్సిజన్ కాన్సంట్రేట్ అందజేత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం విలేజ్ లోని వేంశెట్టి శ్రీనివాస్(ఓటు శ్రీనివాస్) భార్య కనక లక్ష్మీ అనారోగ్యంతో ఊపిరితిత్తుల వ్యాధితో మూడు నెలల నుండి ఇబ్బంది పడుతుండగా హాస్పటల్లో సుమారుగా 20 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. ఆమెకు ప్రస్తుతం ఆరు నెలల వరకు ఆక్సిజన్ మీదనే ఉండవలసి వసుందని, ఆర్థిక పరిస్థితి దృష్ట్యా మనక్లబ్‌ను సంప్రదించి ఒక ఆక్సిజన్ కాన్సెంట్రేట్ ఇప్పించగలరని వేడుకొన్నారు. మన జిల్లా గవర్నర్ గారైన ఎన్.వెంకటేశ్వరరావు సంప్రదించగా తక్షణమే మన క్లబ్బుకు ఒక ఆక్సిజన్ కాన్సంట్రేట్ అందించారు. ఈ సమావేశంలో క్లబ్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్ సెక్రెటరీ పరంకుశం శ్రీహరి, కోశాధికారి శామకూరి నరసయ్య, చాటర్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్, క్లబ్ సభ్యులు లక్కాకుల సత్యానారాయణ, మారం సమ్మిరెడ్డి, రుద్ర శ్రీకాంత్, రాపోలు శ్రీనివాసు, రాపాక కుమారస్వామి, కరివెందుల కృష్ణారెడ్డి, దాసరి అశోకు, డాక్టర్ మోహన్ నాయక్, గంజి వీరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని బొజ్యా తండా గ్రామ పరిధిలోని సిత్యా తండాకు చెందిన భూక్య కోమటి ఆదివారం మృతి చెందడంతో ఆమె కుటుంబానికి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాలోత్ సునీత రాజేందర్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఝాన్సీ రెడ్డి పంపిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో గిరిజనులకు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు ఝాన్సీ రెడ్డి అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఝాన్సీ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికులా పని చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మాలోత్ శంకర్, ఉపాధ్యక్షులు నేతావత్ సుధాకర్,వార్డు సభ్యులు మాలోతు వెంకన్న, బానోత్ సుమన్, నాయకులు మాలోతు పాప, మాలోతు బాబురావు, మాలోతు విజయ్, మాలోతు సోమాని,మాలోత్ గోపి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అంతరాలు లేని సమాజాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలి : నేతకాని రాఖేష్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కుల, మత, లింగ అంతరాలు లేని సమాజాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా నేటి విద్యార్థి, యువతరం కృషి చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్, కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి కామగోని శ్రావణ్‌లు అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలో జరిగిన సత్యశోధక సమాజ్ 150వ ఆవిర్భావ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నేడు దేశంలో, రాష్ట్రంలోని ప్రభుత్వాలు కులమతాలను రెచ్చగొడుతూ, అంతరాలను సృష్టిస్తూ, వైశ్యామ్యాలు పెంచే విధంగా తమ పాలనను కొనసాగిస్తున్నారని, అందులో భాగంగానే విద్యారంగంలో పాఠ్యాంశాలుగా బ్రాహ్మణీయ, ఫాసిస్ట్ మతతత్వ భావాలను పాఠ్యాంశాలుగా చేర్చి, మూఢ విశ్వాసాలను పెంపొందించి విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారని, అది నేటి సమాజానికి తిరోగమనానికి తీసుకెళ్తున్నారని వారు విమర్శించారు. మతం పునాది మీద దేశ భవిష్యత్తును నిర్మించలేమని, కుల,మత, లింగ చాందస భావాలను తొలగించడమే మన ముందున్న తక్షణ కర్తవ్యం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రాల అభినయ్, మూడవత్ సంతోష్, బోడ గణేష్, ఇస్లావత్ రాకేష్, బోడ నిఖిల్, మూడ్ నరసింహ, దేవకి, రేష్మ, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటన

స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ రాజునాయక్



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకై రాష్ట్రంలో పోరాటం చేసిన ఏకైక సంఘం గిరిజన శక్తిగిరిజన శక్తి గత ఆరు సంవత్సరాలలో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుపై రాష్ట్రంలో అన్ని రాజకీయ, ప్రజా సంఘాలను కలుపుకొని అఖిలపక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలలో గిరిజన మేధావులతో, విద్యార్థి సంఘాలతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది.గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు కోర్ర శరత్ నాయక్ గారి ఆధ్వర్యంలో గిరిజన శక్తి వ్యవస్థాపకులు డా. వెంకటేష్ చౌహన్ డా. రాజారాం నాయక్ ఆదేశాల మేరకు కేంద్ర మంత్రులను, వివిధ రాష్ట్రాల రాజకీయ పార్టీల ఎంపీలను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని రాజు నాయక్ తెలిపారు. గిరిజన శక్తి పోరాటం వల్ల ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం - 2014 లోనీ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ఎట్టకేలకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతున్నట్లు ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మహబూబ్ నగర్ లో జరిగిన బహిరంగ సభలో ప్రకటించడాన్ని గిరిజన శక్తి స్వాగతిస్తుందని ఈ ఉద్యమంలో భాగస్వామ్యులైన గిరిజన శక్తి సైనికులకు వెంటుండి నడిపించిన మేధావులకు, ఉద్యోగులకు, జాతి శ్రేయోభిలాషులకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులకు, మండల నియోజకవర్గ స్థాయి నాయకులందరికీ ముఖ్యంగా యూనివర్సిటీ స్థాయిలలో పోరాడిన ప్రతి ఒక్కవిద్యార్థినీ,విద్యార్థులకు ప్రతి ఒక్కరికి గిరిజన శక్తి తరపున హదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాము.రాబోయే రోజుల్లో గిరిజన శక్తి మరింత ఎక్కువగా గిరిజన హక్కుల సాధనకై పోరాటం చేస్తుందని, వాటిలో కూడా మీ అందరి సహకారం ఉండాలని కోరుకుంటున్నాము. అదేవిధంగా గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు అంగీకరించిన ప్రధాని ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

కుల వివక్షత మనువాద మతోన్మాదంపై ఉద్యమించండి.

నవతెలంగాణ-హన్మకొండ

కుల వివక్షత పై మనువాద మతోన్మాదంపై పోరాడాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు.కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 1998 అక్టోబర్ 2న ఏర్పడిందని అప్పటినుండి ఇప్పటికీ 25 సంవత్సరాలుగా ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలనకై, దళిత, గిరిజన, బలహీన వర్గాల తదితరులు పై కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక ,సమానత్వం, సామాజిక ,ఉద్యమాల ఆశయాలను కొనసాగిస్తూ దళిత ,బడుగు, పీడిత వర్గాల ,ఐక్యతకై కులాంతర, వివాహాలను, ప్రోత్సహిస్తూ కుల వివక్షత కుల వ్యవస్థ, నిర్మూలించాలనుకునే ఏ కులంలో పుట్టిన వారైనా సంఘంలో పని చేయవచ్చని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. , దళితులపై జరుగుతున్న, అకత్యాలను ,ఎండగడుతూ 25 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాన్ని చేస్తుందని అందుకని అక్టోబర్ రెండు నుంచి తొమ్మిదిరోజుల వరకు జరిగే కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆవిర్భావా దినోత్సవాలనను హనుమకొండ జిల్లా 14 మండలాలో జెండా ఆవిష్కరణలు చేయాలని దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉత్సవాలు జలపాలని కోరారు. ప్రతి మండల కేంద్రాలలో ఈ యొక్క సంఘం ఆశయ సాధన ముందుకు తీసుకెళ్లడం కోసం వారోత్సవాలను జయప్రదం చేయాలని కెవిపిఎస్ కార్యకర్తలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాస్వామ్యంలో ప్రతి మనిషికి తన యొక్క స్వేచ్ఛని చెప్పుకునే హక్కు ఉందని అలాగే అక్కడక్కడ గ్రామపంచాయతీ ల నుండి కార్యకర్తలకి ఇబ్బందులు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని అలాంటివి జరగకుండా జిల్లా కలెక్టర్, మరియు ఉన్నత అధికారులతో పాటు మీడియా ప్రతినిధులందరు మరియు అధికారులను, ప్రజా ప్రతినిధులు, ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఆశా వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం ఆవరణలో ఆశా వర్కర్లు హక్కుల సాధన కోసం పోరాడుతూ శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రావు పద్మ ముఖ్య అతిథిగా హాజరై ఆశా వర్కర్లకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్ర సర్కార్ ప్రజలకి అందించే పథకాలలో పూర్తిగా విఫలమైందన్నారు. ఆశా వర్కర్ల ఆశలని నిరాశ పరిచింది కేసిఆర్ ప్రభుత్వమేనని పండిమడ్డారు. ఆడబిడ్డలైన ఆశా వర్కర్ల ఉసురు ఊరికే పోదని వచ్చే ఎన్నికల్లో వారి కన్నీటి రోధనతో మట్టికొట్టుకుపోతారని శాపనార్థాలు పెట్టారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, వరంగల్ పార్లమెంటు కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, బీజేవైఎం హనుమకొండ జిల్లా ప్రదాన కార్యదర్శి తాళ్ల శ్యాం, డివిజన్ ప్రదాన కార్యదర్శి మట్టేడ సుమన్, కుంభార్కర్ సాయికిరణ్, రెబ్బ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఒక్కరూ తమ చుట్టూ వున్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పర్వత గిరి సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర రావు అన్నారు. మండల కేంద్రంలో "స్వచ్ఛత హీ సేవ"కార్యక్రమంలో భాగంగా ఆదివారం పరిసరాల పరిశుభ్రత కోసం వైద్య సిబ్బంది తో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ కె. ప్రశాంతి,సిబ్బంది బి.కీర్య, జీ పీ సిబ్బంది ఎం.కర్ణాకర్ ఫీల్డ్ అసిస్టెంట్ జి.లింగమూర్తి,సి ఎ లు సుబ్రమహణ్యం,సిహెచ్.దేవేందర్ మరియు పర్వతగిరి ఆశ వర్కర్ లు తదితరులు పాల్గొన్నారు.

వయో వృద్ధుల సంరక్షణను భారంగా పరిగణించవద్దు

నవతెలంగాణ-పర్వతగిరి

వయో వద్దుల సంరక్షణ ను వారి సంతానం భారంగా పరిగణించవద్దని నెక్కొండ గ్రామీణ హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గటిక మల్లయ్య అన్నారు.మండలం లోని చింతనెక్కొండ లో వయో వద్దుల దినోత్సవం సందర్భంగా ఆదివారం హిత కారిణి సేవా సంఘం చింత నెక్కొండ బ్రాంచ్ కార్యాలయం లో స్థానిక వయో వద్దులకు సన్మానం చేశారు.అనంతరం ఆయన మాట్లాడారు.వద్ధ తల్లిదండ్రుల సంరక్షణ,పోషణ బాధ్యతలను వారి సంతానం ఎల్ల వేళలా క్షేమంగా చూసుకోవాలని అన్నారు.ఒకవేళ వారి పై నిర్లక్ష్యం చేస్తే చట్టరీత్య అధికారులు చర్య తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పుట్ట స్వామి, గటిక స్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటా

నవతెలంగాణ-దామెర

వివిధ పార్టీల నుండి బిజెపిలో చేరిన కార్యకర్తలకు అండగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురు బిక్షపతి అన్నారు. ఆదివారము దామెర మండలంలోని తక్కలపాడు గ్రామానికి చెందిన 50 మంది కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరారు వారికి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వము యువతకు మొండి చేయి చూపించడంతో నిరుద్యోగ సమస్య పెరిగిందని యువత కేసిఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు .దేశంలో నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పరకాల నియోజకవర్గం లోని ప్రతి గ్రామం నుండి బిజెపిలో చేరుతున్నారని వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం వచ్చేందుకు కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ బిజెపి జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త సైనికు నీ వలె పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దామెర మండల బిజెపి కార్యదర్శి గోగురా సతీష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు సిలువేరు చంద్ర కిరణ్ ,గోపీచంద్ ,అనిల్ ,రాకేష్ ,మహేష్ ,కిరణ్, కోటి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య సమాజ నిర్మాణం

టీఎస్ఆర్‌జేసీ ప్రిన్సిపాల్ ఇందుమతి



నవతెలంగాణ-హసన్‌పర్తి

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య సమాజ నిర్మాణం సాధ్యమని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఇందుమతి అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసు రోడ్డు టీఎస్ఆర్‌జేసీ బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఎన్‌సీసీ క్యాడెట్స్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని ఆదేశానుసారం స్వచ్ఛత అభియాన్-2023 కార్యక్రమంలో భాగంగా ప్లకార్డులు, బ్యానర్‌తో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛత వల్ల కలిగే లాభాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇందుమతి మాట్లాడుతూ ఆరోగ్య సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా నిషేదించాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తా చెదారం వేసి ప్రజారోగ్య సమస్యలకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సూచనలు పాటిస్తూ స్వచ్ఛతను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ 8వ (టీ) గర్ల్స్ బెటాలియన్ కల్నల్ రాజేష్‌కౌశిక్, కెప్టెన్ ఇందుమతి, అధ్యాపక సిబ్బంది సరళారెడ్డి, ప్రసూనా, సునిత, వినోద, లిల్లీ క్రిస్, ఇందిరా, సదానందం, ఆకుతోట సాంబయ్య, మమత, పర్వీనా, ప్రియదర్శిని, ప్రమీల, రామారావు, ప్రసాద్, వెలిశోజు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ స్పీకర్ సిరికొండ పరామర్శ



నవతెలంగాణ-నడికుడ

నడికూడ సర్పంచ్ ఊర రవీందర్ రావు తండ్రి ఊర రాజేశ్వరరావు పరమపదించిన సందర్భంగా తెలంగాణ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆదివారం సర్పంచ్ నివాసంలో వారి తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నడికూడ ఉపసర్పంచ్ కిన్నెర మణి, పీఏసీఎస్ డైరెక్టర్ ఊర సతీష్ రావు, బిఆరెస్ సీనియర్ నాయకులు పాడి ప్రతాప్ రెడ్డి కొక్కి ఎదిరాల శ్రీధర్ రావు, వార్డ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సూరిపల్లిలో ముగిసిన ఎస్జీఎఫ్ఐ క్రీడా పోటీలు

విజేతలకు బహుమతుల ప్రధానం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం సూరిపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 67వ ఎస్జీఎఫ్ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) క్రీడా పోటీలు ఆదివారంతో ముగిసాయి. ఈ క్రీడా పోటీల ముగింపు హెచ్ఎం బత్తుల పరమేశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎంఈఓ రత్నమాల ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులల్లో ఉన్న ప్రతిభ, నైపుణ్యతను వెలుగు తీయడానికి ఇలాంటి క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. అండర్ 14, 17 సంవత్సరాలు బాల బాలికల ఆటలు ఘనంగా నిర్వహించామని గెజిటెడ్ హెడ్మాస్టర్ పరమేశ్వర్ తెలిపారు.బాలుర విభాగంలో కోకో, వాలీబాల్ లో సూరిపల్లి విజయం సాధించగా, కబడ్డీలో సిద్ధార్థ స్కూల్ క్రీడాకారులు విజయం సాధించారు. బాలికల వాలీబాల్ లో టీఎస్డబ్ల్యూఆర్ఎస్ నెక్కొండ బాలికలు ప్రథమ స్థానంలో నిలువగా, కబడ్డీ విభాగంలో రెడ్లవాడ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం, కోకో లో సూరిపల్లి బాలికల జట్టు విజయం సాధించారని జోన్ సెక్రెటరీ రాంబాబు తెలిపారు. విజేతలుగా నిలిచినా క్రీడాకారులకు ఎంఈఓ రత్నమాల, గెజిటెడ్ హెడ్మాస్టర్ పరమేశ్వర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సూరిపల్లి గ్రామ సర్పంచ్ గీత భాస్కర్, ఎంపీటీసీ మాదాటి శారద శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ పరకాల వెంకట మల్లు పాల్గొన్నారు. క్రీడాకారులకు కంది గోపాల్ రెడ్డి, కంది కష్ణ చైతన్య బహుమతులు బహుకరించగ, క్రీడాకారులకు టీ షర్ట్స్ నెక్కొండ సర్పంచ్ సొంటి రెడ్డి యమునా రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తోట సాంబయ్య టీ షర్ట్స్ బహుకరించారు.క్రీడలకు తమ వంతు సహకారం అందించిన దాతలు కతజ్ఞతలు తెలియజేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం | అక్టోబర్ 02, 2023 | www.navatelangana.com

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన చెన్నూరి సారమ్మ ఇటీవలే మృతి చెందగా ఆ కుటుంబానికి ఆదివారం సర్పంచ్ నడిపెల్లి.మధుసూదన్ రావు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ రెండవ ఎంపిటిసి చెన్నూరి.రమాదేవి మధూకర్ సొసైటీ డైరెక్టర్ రామదాసు.రాజు, మాజీ సొసైటీ చైర్మన్ పిన్నింటి. మాధవరావు, కుల పెద్ద మనుషులు పైడిమల్ల దేవేందర్, చెన్నూరి రమేష్, చెన్నూరి. పెద్ద మధూకర్, దారకొండ.శంకర్, బందేల.భాస్కర్, యువ నాయకులు నక్క. రాజశేఖర్, చెన్నూరి.మోహన్ బాబు, ప్రశాంత్, గణేష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే.... : ఐఎన్టీయూసీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఓటమి భయంతో బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలను చేస్తున్నారని ఐఎన్టీయూసీ ములుగు జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దుంపెళ్ళ గూడెం గ్రామం లో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారంలో శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ఆమోదయోగ్యమైన అరు పథకాలతో ప్రజల ముందుకు వెళుతుందని పథకాలను ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు. మూడు సంవత్సరాల క్రితం జరిగిన జీడి వాగు సంఘటనను బీఆర్ఎస్ పునరావృతం చేస్తూ ప్రజలకు చూపిస్తున్నారని ఈ అసత్య ఆరోపణలు ప్రజలు తిప్పికొడతారని అన్నారు. ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల జిల్లా నాయకులు, మండల నాయకులు, బూత్ ఇంఛార్జిలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు, యూత్ నాయకులు మరియు మహిళా నాయకురాలు అందరూ హాజరయ్యారు.

రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి తీరు మార్చుకోవాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

నవతెలంగాణ - ములుగు



రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి పద్ధతి మార్చుకోవాలని బాధ్యతాయుతమైన పదవిలో ఉండి విచక్షణ కోల్పోయి మాట్లాడడం తగదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అశోక్ మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక ఆదివాసీ ఎమ్మెల్యే అని చూడకుండా డ్రామాలు, రీ3లూ ఎమ్మెల్యే అనడం తగదన్నారు. వరుదలు వచ్చిన, ఇతర ఆపదలొచ్చినా సీతక్క ప్రజల్లో ఉంటూ సేవలందిస్తున్నారని అన్నారు. దీనిని జీర్ణించుకోలేని వారు, రాజకీయంగా ఎదుర్కోలేక నిందారోపణలు చేయడం సరికాదన్నారు. 4 సంవత్సరాలుగా ములుగు నియోజక వర్గం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సీడీపీ నిధులు రూ.9 కోట్లు ఇవ్వకుండా ప్రతిపక్ష ఎమ్మెల్యే పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారన్నారు. మా ప్రాంత నిధులు మాకు ఇవ్వాలని కోర్టు మెట్లు ఎక్కితే ఆరోపణలు చేయడం ఏంటని ప్రశ్నించారు. పోరాటాల ఫలితంగా ములుగు జిల్లా ఏర్పాటైందని, ాామల్లం పల్లి ప్రజలు రాస్తో రోకోలు ధర్నాలు, దీక్షలు చేపట్టిన తరువాత ఎన్నికలు దగ్గర పడుతుండటంతో మల్లంపల్లి మండలం గా ప్రకటన చేశారన్నారు. దళితబంధు ఎంపిక విషయంలో ఎమ్మెల్యే సీతక్కని ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్,కలెక్టర్ లెటర్ ఇవ్వడంతో పేద ప్రజల దగ్గర దరఖాస్తు తీసుకొని ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి జిల్లా కలెక్టర్ కి ఇవ్వడం జరిగిందన్నారు. తాఉ ఇచ్చిన లిస్టు పక్కకు పెట్టి రాత్రికే రాత్రే బీఆర్ఎస్ నాయకులు పంపిన లిస్టును ఫైనల్ చేశారన్నారు. ఏ పద్ధతిలో ఎంపిక చేశారని ఎమ్మెల్యే సీతక్క అడగడం తప్పా అన్నారు. మొదటి విడుత లో 100 మందిని అర్హులైన వారికి ఇచ్చారని, మీలాగా రాత్రికి రాత్రే ఎంపిక చేయలేదని అన్నారు. గృహ లక్ష్మి పథకంలో నియోజక వర్గానికి 2వేల ఇళ్లు ఇచ్చి, అవి కూడా బీఆర్ఎస్ కార్య కర్తలకు ఇచ్చి పేదలను మోసం చేశారన్నారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా హెల్త్ ప్రొఫైల్ ములుగు జిల్లాలో ప్రారంభించి ఇప్పటి వరకు రిపోర్టులు ఇవ్వలదని అన్నారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి బాగ్వాన్ రెడ్డి, ములుగుమండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వేంకటా పూర్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్షపతి, జిల్లా అధికార ప్రతినిధి సర్పంచ్ ఎండీ అహ్మద్ పాషా,బీసీ సెల్ మండల అధ్యక్షులు పోడాల ఓం ప్రకాష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి, మైస ప్రభాకర్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవ్ సింగ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నునెటి శ్యామ్, వక్కల నర్సయ్య బొడ రఘు,కోగిల రాంబాబు, రామ స్వామి, రమేష్,రవి,రాజుమైనార్టీ నాయకులు మహమ్మద్ సలీం, మహమ్మద్ జహీర్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అభినవ్ చారి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



శ్రీధర్ బాబు పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

విద్య అభివద్ధి పరంగా చరిత్ర కలిగిన కుటుంబం

నవతెలంగాణ-మహాదేవపూర్

ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మంథని నియోజకవర్గంలో విద్య, అభివృద్ధి పరంగా చరిత్ర కలిగిన కుటుంబం వారిదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, ఎంపీపీ రాణి బాయ్, జెడ్పిటిసి గుడాల అరుణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథని నియోజకవర్గం లో కళాశాలలో రింగురోడ్డుతోపాటు అనేక అభివద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. ప్రతి గ్రామంలో రోడ్లు వేయించిన ఘనత శ్రీధర్ బాబుదేనని అన్నారు. 40 సంవత్సరాలుగా పరిపాలిస్తూ శ్రీధర్ బాబు కుటుంబం నియోజకవర్గం లో ఎలాంటి అభివద్ధి చేయలేదని విమర్శించడం పుట్ట మధుకు తగదని అన్నారు. ప్రజలను మభ్యపెట్టే మాటలు మానుకోవాలని అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు ద్వారా లాభాలు పొంది రైతులను మభ్య పెట్టే ప్రయత్నం చేశారని, ఇప్పటికీ ముంపుకు గురవుతున్న పంట పొలాల రైతులకు నష్టపరిహారం అందించలేదన్నారు. ప్రాజెక్ట్ వల్ల అనేక లాభాలు జరిగాయని తప్పుడు ప్రచారం చేస్తూ ఈ ప్రాంత రైతుల కోసం ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ముఖ్యమంత్రితో మాట్లాడి రైతుల పంట పొలాలకు నీళ్లు ఇప్పించే ప్రయత్నం చేశారా అని ప్రశ్నించారు. ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా మహాదేవపూర్ సభలో పుట్ట మధు వ్యక్తిగత విమర్శలకు దిగడం భావ్యం కాదని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివద్ధిపై మాట్లాడాలని అన్నారు. ప్రజాకర్షణ గ్యారెంటీ పథకాలు పెట్టి కర్ణాటకలో విజయవంతంగా అమలు చేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు రైతులకు అనేక సంక్షేమ పథకాల అమలులో ముందుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పథకాలని అమలుచేసి ప్రజల అభివృద్ధికి పాటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వామన్ రావు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇర్షాద్ అహ్మద్, కార్యదర్శి సలావుద్దీన్, మండల అధ్యక్షుడు అస్రార్ ఖురేషి, యువజన నాయకులు తిరుపతి రెడ్డి కోట సమ్మయ్య రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా శాంతి ర్యాలీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆదివారం మదీనా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు ఎండి ఎజాస్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ చేపట్టారు. జెడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీపీ రాణి బాయ్ , పలిమెల ఎస్సై తమస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోటా రాజబాబు హాజరై ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మదీనా మస్జిద్ ఇమామ్ మరఘుబ్ ఆలం అధ్యక్షుడు ఎండి షాహిద్ కార్యదర్శి మిన్ను భాయ్ మాట్లాడుతూ విశ్వానికి మహమ్మద్ ప్రవక్త శాంతి దూత అని అన్నారు. మదీనా మస్జిద్ కమిటీ , శాంతి ర్యాలీ కార్యవర్గం అధ్యక్షుడు ఎండి ఎజాస్ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



అనారోగ్యంతో సీనియర్ గ్రామీణ వైద్యుడు

కిషన్ రాజు మృతి... పలువురి సంతాపం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ గ్రామానికి చెందిన సీనియర్ గ్రామీణ వైద్యుడు, మనం దినపత్రిక మండల జర్నలిస్ట్ ఎర్రం కిషన్ రాజు (59) అనారోగ్యంతో హైదరాబాద్ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కిషన్ రాజు 30 సంవత్సరాలుగా మండలంలోని పలు గ్రామాలకు వైద్య సేవలు అందిస్తున్నాడు.ఆయన ఆకాల మరణం చాలా బాధాకరమని పలువురు సంతాపం వ్యక్తం చేశారు. కిషన్ రాజు ఆకాల మతి ఇటు వైద్య వత్తికి, అటు జర్నలిస్ట్ వత్తికి తీరని లోటని మండల ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, టియూడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా కోశాధికారి, తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, కొయ్యూర్ సర్పంచ్ సిద్ది లింగమూర్తి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.



'ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి'

నవతెలంగాణ ఏటూరు నాగారం ఐటీడీఏ

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషికాలను రద్దుచేసి ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని ఆశాల సంఘం నాయకురాలు బొగ్గం సరిత అన్నారు. ఆశాలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం ఏడవ రోజు కొనసాగింది. మండల కేంద్రంలో దీక్ష శిబిరం వద్ద కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆశలకు ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. 2021 జులై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల పెండింగ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలి, సంక్షేమ పథకాలన్నింటిని వర్తింపజేయాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు రూ.1000 చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే అంద జేయాలన్నారు. ఆశాలకు ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ వెంటనే విడుదల చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, పారితోషికం లేని అదనపు పనులు ఆశాలు చేయమని ప్రభుత్వాన్ని సరిత డిమాండ్ చేశారు. ఏజెన్సీలో ఆశాలంతా గిరిజన, దళిత, తరగతుల వారే కాబట్టి ప్రభుత్వం మాట్లాడితే దళిత గిరిజనులను వారు అడుగుతున్న న్యాయమైన కోరికలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందన్నారు. కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, కాసింబీ, రాణి, లావణ్య సుమలత, మాధవి, సునీత, వనజ, భవాని, సీఐటీయూ నాయకుడు దావూద్ పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో విద్వేషకర, తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి

సోషల్ మీడియాలో విద్వేషకర, రెచ్చగొట్టే, తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్లా కరుణాకర్ హెచ్చరించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని జిల్లా పోలీసులు నిరంతరం గమనిస్తారని అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులుపెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన చిత్రాలు, వీడియోలను పోస్ట్ చేయ వద్దని, వ్యక్తిగత దూషణకు దిగడం, వార్నింగ్ ఇవ్వడం, అంతర్గత వివరాలు గురించి అనవసర పోస్టులు, కామెంట్స్, సోషల్ మీడియాలో పెట్టవద్దని, సమాజంలోని వ్యక్తులపై, సంస్థలపై గాని తప్పుడు, రెచ్చగొట్టే ఆరోపణలు చేసిన, అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రాం, టెలిగ్రామ్, యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాలను వేదిక గా చేసుకోని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేస్తే, తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా అప్రమత్తతో వ్యవహరించాలని, లేదంటే తగిన పర్యావసనాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా యువత, వారి భవిష్యత్తును అనవసర పోస్ట్ ల ద్వారా నష్టపరుచుకోవద్దని సూచించారు.

పెద్దతూండ్లలో స్వచ్ఛతహి సేవా కార్యకమం

నవతెలంగాణ-మల్హర్‌రావు

పరిశుభ్రత, పచ్చదనం,స్వచ్ఛతహి సేవా కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో పర్యవరణాన్ని కాపాడాలని పలువురు శ్రమదానం చేశారు. కిరాణ, సోడా తదితర చిరు వ్యాపారులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. బయో ప్లాస్టిక్ 90 రోజుల్లో భూమిలో కలిసిపోతుందని, ఈ బయో ప్లాస్టిక్ ను డిఆర్డీఓ ఆధ్వర్యంలో కె.వీరబ్రహ్మం శాస్త్రవేత్త దీనిని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ బయో ప్లాస్టిక్ తయారీకి క్రూడ్ ఆయిల్ వ్యర్థాలు, మొక్కజొన్న పిండితో వీటిని తయారు చేస్తారని చెప్పారు. వీటిని వాడటం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని, ప్రస్తుతానికి తిరుపతి, యాదగిరి పుణ్యక్షేత్రాలు గ్రీన్ హిల్స్ లక్ష్యంగా బయో ప్లాస్టిక్ వాడుతున్నట్లు వివరించారు. సర్పంచ్ విజయ నాగేశ్వరరావు, వార్డు సభ్యులు,అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని గ్రామాన్ని స్వచ్ఛతగా తీర్చిదిద్దాలని సర్పంచ్ మోటె ధర్మారావు అన్నారు. ఆదివారం స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు, వెలుగు సిఏలు, విద్యార్థులు, యువకులు, మహిళలు, గ్రామస్తులతో స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల వైద్యాధికారిణి డాక్టర్ నాగరాణి, సర్పంచ్ నేతత్వంలో గ్రామస్తులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు బత్తిని అనిత, మోటె రజిత, బత్తిని లావణ్య, సిఏలు వనజ, మాధవి పాల్గొన్నారు.

ఆదివాసీమ్యూజియంలో...

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని మేడారం ఆదివాసి మ్యూజియంలో రేపు గాంధీ జయంతి పురస్కరించుకొని ఆదివారం మ్యూజియం లో ఆదివాసి మ్యూజియం క్యూరేటర్ కురుసం రవి ఆధ్వర్యంలో ఆదివారం పంచాయితీ కార్యదర్శి కొర్నెబెల్లి సతీష్, గ్రామపంచాయతీ సిబ్బంది అందరూ కలిసి స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఆదివాసి మ్యూజియం ప్రాంగణంలో ఉన్న పిచ్చి చెట్లు చెత్తాచెదారాన్ని తొలగించారు, క్లీన్ అండ్ గ్రీన్ గా తయారు.

బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

నవతెలంగాణ-గోవిందరావుపేట

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మద్దినేని తేజ రాజు ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని పసర గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి హాజరై ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం లో భాగంగా పట్టణాలు, గ్రామాలు మురికివాడలో పరిశుభ్రతతో పాటు ఇంటింటికి మరుగుదొడ్లు కట్టించడం జరిగిందన్నారు. స్వచ్ఛమైన త్రాగునీరు, డంపింగ్ యార్డులు, ప్రతి గ్రామ పంచాయతీకి చెత్తను తరలించే వాహనాలు, మోడీ ఆధ్వర్యంలో సమకూర్చారని అన్నారు. బిజెపి నాయకులు , తక్కెళ్ళపల్లి దేవేందర్ రావు, ఏనుగు రవీందర్ రెడ్డి , కర్ర సాంబశివారెడ్డి, రుద్రారపు సురేష్,మెరుగు సత్యనారాయణ, కొత్త సుధాకర్ రెడ్డి, ఏదునూరి రమేష్ , బైరి మహిపాల్ రెడ్డి, యార్లగడ్డ నాగేశ్వరరావు,సంసోద్ రాజన్న నాయక్ పున్నం. ఇస్లావత్ వినోద్ , రవిశంకర్ పూజారి శ్రీనివాస్ మొగిలి,తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-చిట్యాల

పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అంగన్వాడి సూపర్వైజర్ జయప్రద అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో స్వచ్ఛత ఈ సేవ ప్రోగ్రాం లో భాగంగా నాలుగవ కేంద్రంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టడం చేపట్టారు. ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్, ఎంపీటీసీ-2 అనిల్ హాజరై అంగన్వాడీ టీచర్స్ ఆయాలు లబ్ధిదారులతో కలిసి పరిసరాలన్నీ శుభ్రం చేశారు. తడి చెత్త పొడి చెత్తను వేరు వేరుగా గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లో వేయాలన్నారు. బయట ప్రదేశాలలో పడవేయొద్దని వివరించారు. అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ భాగ్యలక్ష్మి సంధ్యారాణి అరుణ జ్యోతి భాగ్యమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

నవతెలంగాణ-మల్హర్ రావు

భారీ వర్షాలకు,ఇసుక,బొగ్గు లారీల రవాణాలో దెబ్బతిన్న తాడిచెర్ల నుంచి కొయ్యూర్, నాగులమ్మ వరకు దెబ్బతిన్న డబుల్ రోడ్డుకు ఆర్అండ్ బి అధికారులు మరమ్మతులు చేపట్టారు. టీఎస్ జెన్కో ద్వారా రూ.1కోటి మంజూరైన విషయం తెలిసిందే. కాగా పెద్దతూండ్ల ఇప్పల క్రాస్ నుంచి తాడిచెర్ల ఎంపిడిఓ కార్యాలయం వరకు భారీగా గుంతలు పడిన చోట జేసిబి సహాయంతో తొలగించి కంకర నింపి చదును చేస్తున్నారు.అనంతరం దాంబర్ తో ప్యాచ్ వర్క్ చేయునట్లుగా అధికారులు ప్రకటించారు.



మంత్రి కేటీఆర్‌ను కలిసిన 'పుట్ట'

నవతెలంగాణ-మహదేవపూర్

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం పర్యటనలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ను ఆదివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా జెడ్పి చైర్మన్ పుట్ట మదూకర్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఆయనవెంట పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ సల్ల తిరుపతయ్యమండల సీనియర్ నాయకులు వెన్నెపురెడ్డి మోహన్ రెడ్డి ఉన్నారు.

మాజీ సర్పంచ్‌కు ఎమ్మెల్యే నివాళి

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం,చెల్పూరు గ్రామానికి చెందిన, మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి మృతిచెందాడు. ఆదివారం భగవాన్ రెడ్డి పార్థీవ దేహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

మండల కేంద్రంలో ఆనారోగ్యంతో ఆదివారం మతి చెందిన ఇర్ప సదానందం కుటుంబాన్ని ములుగు ఎమ్మెల్యే సీతక్క పరామర్శించారు. ఆనందం కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



గౌడ గర్జనకు తరలిన గౌడన్నలు

నవతెలంగాణ-గణపురం

ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరుగుతున్న గౌడ గర్జనకు ఆదివారం గౌడ సంఘం జేఏసీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ గ్రంధాలయ చైర్మన్ కేజీ కేఏస్ జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. గణపురం మండల గౌడ సంఘం అధ్యక్షుడు మార్క కొమురయ్య. మామిండ్ల వెంకటేశ్వర్లు డైరెక్టర్లు తదితరులు తరలి వెళ్లారు.

వెంకటేష్ కుటుంబాన్ని ఆదుకుంటాం

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఎలక్ట్రీషియన్ వెంకటేష్ కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని టి పీఈటిఎఫ్ మండల అధ్యక్షుడు సామా మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పస్రా గ్రామంలో వెంకటేష్ కుటుంబ సభ్యులకు 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ వెంకటేష్ కుటుంబ సభ్యులు కుమారులు చిన్నపిల్లలు కావున భవిష్యత్తులో కూడా కుటుంబానికీ సంఘం తరపున ఆర్థికంగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, రవి శంకర్, సోమిరెడ్డి, భాస్కర్, లింగయ్య, తిరుపతిరెడ్డి, సాంబశివ, శ్రీకర్, నాగరాజు, మధు, కష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ నాయకులకు

ఓటమి భయం పట్టుకుంది

ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటీడీఏ

బిఆర్ఎస్ నాయకులకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కడ ఓడిపోతామనే భయం తోనే కాంగ్రెస్ పార్టీ నాయకులపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే సీతక్క మండిపడ్డారు. మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మెల్యే విలేకరులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా టిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయం చేస్తున్నారన్నారనీ, సంబంధం లేని మాటలతో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. మొదటి విడత దళిత బంధు ఎంపికలో గత జడ్పీ చైర్మన్ జగదీష్ కూడా అర్హులైన దళితులను దళిత బందు లో ఎంపిక చేయాలన్నారు. పార్టీ విభేదాలు పక్కన పెట్టి అర్హులైన వారికి పరదర్శకంగా దళిత బంధం వచ్చే విధంగా చేశానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎక్కడ గెలుస్తుందని భయంతోనే తట్టుకోలేక టిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ప్రజలు నన్ను ఆశీర్వదిస్తున్నారని ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా గెలుపు కాంగ్రెస్ దేనని దిమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ టిఆర్ఎస్ నాయకులు మాట్లాడే చిల్లర మాటలపై స్పందించాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి, దళిత బంధు ఇతర పథకాలు కూడా అసలు ఎవరికి వస్తున్నాయి , ఎవరు రుణాలు పొందుతున్నారో ప్రజలకు అర్థం కాకుండా పోయిందన్నారు. అనర్హులకు, ధనవంతులకు ఆ పార్టీ నాయకులు పథకాలను కట్టబెట్టి అర్హులైన వారికి అన్యాయం చేశారని జిల్లా కలెక్టర్ స్పందించి దళిత బంధు గృహలక్ష్మి పథకాలపై పర్యవేక్షణ చేయాలన్నారు.నేటి గాంధీ జయంతి రోజు ప్రజలంతా స్థానిక గ్రామపంచాయతీ ల ముందు నిరసన తెలిపాలన్నారు. టిఆర్ఎస్ నాయకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి న్యాయం చేయాలన్నారు. అంతేకానీ ఇతర పార్టీలపై బురద చల్లే ప్రయత్నం చేస్తే ఎవరు ఊరుకోరని ఎమ్మెల్యే సీతక్క హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు

నవతెలంగాణ- ములుగు

భారతీయ జనతా పార్టీ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ సమ్మక్క సారలమ్మ పేరు మీదుగా ఇచ్చినందుకు ములుగు జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ శ్రేణులు కార్యకర్తలు టపాకా యలతో అంగరంగ వైభవంగా సంబరాలు చేసుకున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ అజ్మీర ప్రహ్లాద్ పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విభజన చట్టం ప్రకారం యూనివర్సిటీ కేటాయిస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా 9 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ఎస్ సమయాన్ని వృధా చేస్తూ తెలంగాణ ప్రజానీకాన్ని గిరిజన యూనివర్సిటీ విషయంలో తప్పుదోవ పట్టించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని తలలు వంచి ఈ రోజు కేంద్ర ప్రభుత్వం సమ్మక్క సారలమ్మ గిరిజన యూనివర్సిటీ ప్రకటించడం సంతోష కరమని అన్నారు. రాబోయే రోజులలో రాష్ట్రంలో ములుగు నియోజకవర్గంలో కాషాయపు జెండా ఎగురవేసి ములుగు నియోజకవర్గాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి బహుమతిగా ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం జిల్లా కార్యదర్శి శిలమంతుల రవీంద్ర చారి ,జిల్లా కార్యాలయ కార్యదర్శి చల్లూరి మహేందర్ ప్రచార కార్యదర్శి దొంతి రెడ్డి రవి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతి రెడ్డి రాకేష్ రెడ్డి, యువమోర్చా జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ జిల్లా నాయకులు గాదం కుమార్, గట్టు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.